WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
గురువారం, 08 మే 2025
Published from Hyderabad, Karim nagar & Na... ada.

సంపుటి: 16 | సంచిక: 129
పేజీలు: 08 | వెల: రూ.2:00



## భారత సైనిక పాటవానికి సెల్యూట్

- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందే
- బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించాలి
- ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన ఓవైసీ

హైదరాబాద్,మే7(సాక్ష్యం): భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడుతున్నాని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం

మిగతా 2 లో..




## కృష్ణా నీటి అక్రమ వాడకాలకు చెక్

- పలుచోట్ల టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి
- పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి
- కేంద్ర జలసంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్

న్యూఢిల్లీ,మే7(సాక్ష్యం): కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ

మిగతా 2 లో..

# 21 టార్గెట్‌లు..

## 25 నిమిషాల్లోనే ఆపరేషన్ సిందూర్..

- అంతం కాదిది.. ఆరంభం మాత్రమే
- అసలు సినిమా ముందుంది
- ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే వ్యాఖ్యలు
- ఆపరేషన్ సింధూర్‌పై విదేశాలకు సమాచారం
- ఆయా దేశాలకు తెలియచేసిన అజిత్ ధోవల్
- లంకాదహనంలాగా సైన్యం దాడులు
- ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్
- ఆర్మీని చూసి గర్విస్తున్నామన్న కాంగ్రెస్
- ఆపరేషన్ సిందూర్ సరైన పేరు
- ఉగ్రమూకలపై దాడితో అమరుల ఆత్మశాంతి
- దాడిలో మరణించిన వినయ్ నర్వాల్ సతీమణి



పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం మొదలైంది.. పాకిస్తాన్, పీవోకేలో మిస్సైళ్లతో విరుచుకుపడింది భారత ఆర్మీ.. ఒకేసారి తొమ్మిది టార్గెట్స్‌పై బాంబుల వర్షం కురిపించింది.. పాకిస్తాన్‌లో 4.. పీవోకేలో 5 చోట్ల ఎటాక్స్ చేసింది.. ఆపరేషన్ సింధూర్ పేరుతో అర్థరాత్రి ఒంటిగంట తర్వాత మెరుపు దాడులు చేసింది.. పాకిస్తాన్‌తోపాటు పీవోకేలో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ఇండియన్ ఆర్మీ నేలమట్టం చేసింది. 8 కిలోమీటర్ల నుంచి 100 కిలోమీటర్ల రేంజ్‌లో మిస్సైళ్ల వర్షం కురిపించింది.. భారత్ దాడుల్లో 70 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.. ఉగ్ర స్థావరాల్లో దాదాపు 100 మంది వరకు మరణించినట్లు సమాచారం.. అయితే, ఆపరేషన్ సింధూర్‌లో కీలక ఉగ్రనేతల హతమయ్యారు. మురిడ్కేలోని మర్కజ్ తయ్యిబాపై దాడుల్లో.. లష్కరే తోయిబా నేత హఫీజ్ అబ్దుల్ మాలిక్ హతమయ్యాడు.. అతనితోపాటు మరో ఉగ్ర నేత ముదాసిర్ ను కూడా మట్టుబెట్టారు. వారితోపాటు మరికొందరు కూడా మరణించినట్లు తెలుస్తోంది..

న్యూఢిల్లీ,మే7(సాక్ష్యం): అంతం కాదిది ఆరంభం అని భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా అప్పుడే అయిపోలేదు..ఇంకా ఉంది' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.
పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్ర స్థావరాలపై దాడిని ఉద్దేశిస్తూ..మాజీ చీఫ్‌ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ శంకర్ రాయ్ చౌదరి కూడా స్పందించారు. ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో కూడిన గొప్ప ఆపరేషన్‌గా ప్రశంసించారు. ఈ దాడులను భారత్ ఆపకూడదని.. కొనసాగించాలని సూచించారు. ఇది యుద్ధం లాంటి పరిస్థితి కాదని.. ఇప్పటికే ఇరుదేశాల మధ్య

మిగతా 2 లో..

## ఆపరేషన్ సిందూర్‌తో మసూద్ అజార్‌కు దెబ్బ

### దాడిలో కుటుంబ సభ్యులు సహా పదిమంది మృతి

మరణించిన ఉగ్రవాదులకు సైన్యం సెల్యూట్

అంతిమయాత్రలో పాల్గొన్న సైనికాధికారులు



ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. ముఖ్యంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని నేలమట్టం చేసింది. విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్ లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిగిన దాడిలో 14 మంది మృతిచెందినట్లు సమాచారం. ఇందులో 10 మంది మసూద్ కుటుంబసభ్యులేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

మిగతా 2 లో..



## ఆపరేషన్ సింధూర్ మనందరికీ

# గర్వకారణం

### పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి

- కేబినేట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ
- రాష్ట్రపతి ద్రౌపది ముర్మూతో మోడీ భేటీ
- ఆపరేషన్ సిందూర్‌పై వివరించిన ప్రధాని
- నేడు అఖిలపక్ష సమావేశానికి ప్రభుత్వం పిలుపు

న్యూఢిల్లీ,మే7(సాక్ష్యం): పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు- తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు

మిగతా 2 లో..

## భారత్‌తో ఉద్రిక్తతలు తగ్గాలన్నదే మా లక్ష్యం

**రెచ్చగొడితే ధీటుగా బదులిస్తాం: పాక్ రక్షణ మంత్రి**

ఇస్లామాబాద్,మే7(సాక్ష్యం): భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తలను తగ్గించేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉన్నట్లు ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తెలిపారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితి నుంచి బయటపడాలని భారత్ ఆశిస్తే, ఆ దిశగా చర్యలు

మిగతా 2 లో..

## పరస్పర చర్చలతో సమస్యలు పరిష్కరించుకోండి

**ఆపరేషన్ సిందూర్‌పై రష్యా స్పందన**

మాస్కో,మే7(సాక్ష్యం): ఉగ్రమూకలపై భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ పై రష్యా స్పందించింది. ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించిన రష్యా భారత్, పాకిస్థాన్ చర్చలతో

మిగతా 2 లో..

## ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం


# అప్రమత్తం

## సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ

- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సీఎం రేవంత్

హైదరాబాద్,మే7(సాక్ష్యం): 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.

మిగతా 3 లో..



## ఓ వైపు ఆపరేషన్ సింధూర్..

**మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్**
**హైదరాబాద్‌లో విజయవంతంగా మాక్ డ్రిల్**
**సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల అప్రమత్తం**




న్యూఢిల్లీ,మే7(సాక్ష్యం): పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్న వేళ... 'ఆపరేషన్ సిందూర్'పేరిట భారత్ మెరుపు దాడులతో గట్టి సమాధానం ఇచ్చింది. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ తామూ దాడులు చేస్తామని ప్రేలాపనలు పేలుతోంది. మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సంక్షోభ సమయంలో పౌరులు ప్రాణాలు ఎలా

మిగతా 3 లో..

## మావోయిస్టు నేతలు రమేష్, జగన్ హతం

**తెలంగాణ-ఛత్తీస్ ఘడ్ సరిహద్దుల్లో గాలింపు**

కొయ్యూరు,మే7(సాక్ష్యం): కొద్దికాలంగా మావోయిస్టుల కదలికలు తగ్గుముఖం పట్టాయి. అయితే చాపకింద నీరులా మావోయిస్టుల కదలికలు పెరిగాయని పోలీసు యంత్రాంగానికి సమాచారం అందింది. మావోయిస్టు నేతలు గాజర్ల రవి అలియాస్ ఉదయ్, కాకూరి పండన్న అలియాస్ జగన్. అరుణతోపాటు 15 మంది మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో నెల రోజులుగా పెద్దఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు. ఆపరేషన్ కగార్ పేరిట తెలంగాణ-ఛత్తీస్ ఘడ్ సరిహద్దుల్లో పెద్ద ఎత్తున

మిగతా 3 లో..



# 'మిషన్ సంకల్ప్'

- కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు
- 26మంది మావోయిస్టుల హతం
- ఎదురు కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం
- కర్రెగుట్టను జల్లెడపడుతున్న భద్రతా బలగాలు
- 24వేల మంది బలగాలు మోహరింపు

రాయపూర్,మే7(సాక్ష్యం): తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి.మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా

మిగతా 3 లో..



# సంపాదకీయం

## భారత్ గర్జన.. సింధూరం మెరిసింది

సగం ప్రపంచమంతా నిద్రపోతున్నది. మిగా సగం ప్రపంచం తమ పనుల్లో నిమగ్నమయ్యింది. నిదుర పోయిన వారికి ఏం జరిగిందో తెలియలేదు. పట్టపగలు అయినా మిగతా సగం ప్రపంచం గుర్తించలేదు. సరిగ్గా పహల్గామ్ దాడి జరిగిన పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ – భారత ప్రతీకారాగ్నితో ప్రత్యర్థి పాక్ గగన తలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో టెర్రరిస్టులు దాక్కున్న తొమ్మిది కలుగుల్లోకి దూరి భారతీయ విస్ఫోటక అస్త్రాలు నేలమట్టం చేశాయి. వాటిల్లో దాక్కున్న టెర్రరిస్టులు ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాకైతే వందమందికి పైనే వుంటారని తెలుస్తోది. అర్ధరాత్రి చిమ్మచీకట్లో ఫెళఫెళార్భటులతో శత్రుభూమిలో నిప్పులు కురిపిస్తూ భారత్ జరిపిన ఈ దాడి అని తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడింది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదుల కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీలు–ముష్కర స్థావరాల్ని పేల్చేసిన భారతీయ అస్త్రాలు రగిల్చిన సింధూర కాంతుల్న చూసి గర్వంతో ఉప్పొంగే వుంటారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాలన్నీ దన్నుగా నిలిచాయి. భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతాసమితిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు. రెండువారాల పాటు పకడ్బందీగా తెరవెనుక యుద్ధ వ్యూహాలు పన్ని, అందరి మద్దతు కూడగట్టి, పటిష్టమైన నిఘా వ్యూహం పన్ని నిర్వహించిన ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారు. కాగల కార్యం మన సేన అత్యంత పకడ్బందీ వ్యూహంతో నిర్వహించిన తీరు అభినందనీయం. మతం పేరిట జరిపిన మారణహోమంలో నిష్కరణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక హిందూ పర్యాటకుల ఆత్మలు శాంతించాయని భావిద్దాం. ఇంతటితో ఊరుకో… దుస్సాహసానికి దిగితే సర్వనాశనం తప్పదు అని అమెరికా పాకిస్తాన్ కి చేసిన హెచ్చరికతో కూడిన హితవుకి తల ఒగ్గిందా సరే… లేకుంటే మళ్ళీ కల్లో కూడా వూహించడానికి భయంతో చచ్చేలా గుణపాఠం చెప్పడానికి భారతీయ సేనలు సరిహద్దుల్లో మోహరించాయి. తమ భర్తలను చంపిన మతోన్మాదుల రక్తంతో మన సోదరీమణుల ఎదుట తిలకం దిద్దిన సైన్యం సాహసానికి వందనం. మొత్తంగా కొందరు అనుకున్నట్లుగా కాకుండా ..ఆలస్యం లేదంటూనే.. భారత్ గర్జించింది. తన సత్తా ఏమిటో చాటింది. మనమేంటో మరోమారు పాక్‌కు రుచి చూపింది. పాముకు పాలుపోసి పెంచుతున్న ఉగ్రమూకల పుట్టలను పగులగొట్టింది. పహల్గామ్ ఊచకోత జరిగిన సరిగ్గా పక్షం రోజలకు అర్ధరాత్రి వేళ పాక్‌పై భారత్ యుద్ధవిమానాలు దాడికి దిగాయి. లక్ష్యాన్ని ఛేదించాయి. ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసిన మెరుపుదాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో కేవలం వారి స్థావరాలనే ఎంచుకుని లక్ష్మిత దాడులకు దిగింది. 9చోట్ల దాడులతో వందకు పైగానే ఉగ్రవాదులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత పాలకులు నెహ్రూ, ఇందిరాగాంధీల దూరదృష్టి లోపం వల్ల పాక్‌తో నిరంతరంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. నాకేం తెలియదని నంగనాచి కబుర్లు చెబుతోంది. అప్పట్లో జరిగిన యుద్ధాల్లో పాక్ జట్టు మనచేతికి వచ్చినా పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం జరిగింది. ఏకుమేకు అయిన చందంగా పాక్ పక్కలో బల్లెంగా మారింది. అందుకుభారీ మూల్యం చెల్లించుకుంటూనే ఉన్నాం. ఆనాడే 90వేల మది సైన్యం భారత్ చేతికి చిక్కినా.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి పట్టుబట్టలేదు. అనేక విషయాలను అలాగే వదిలేశాం. ఇలా చేయడంతో ఇంతకాలం మనం ఎన్నో ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎంతగా అంటే మొన్నటికి మొన్న పాక్ ఉగ్రమూకలు పహల్గామ్‌లో అమాయకులైన హిందువులు 27మందిని అమానుషంగా కాల్చి పారేశారు. హిందువా కాదా అని తేల్చుకుని మరీ కాల్చారు. ఇంతకన్నా దారుణం మరోటి లేదు. భారత్‌ను చీల్చుకుని పుట్టుకొచ్చిన పాక్, బంగ్లాలు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందాన వ్యవహరిస్తున్నాయి. వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సిన సమయంలో ఇప్పుడు భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని ఆపరేషన్ సింధూర్‌ను అమలు చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు, పాక్ భూభాగంలోని మొత్తం 9 ఉగ్రస్థావరాల పై అర్ధరాత్రి దాటిన తరవాత విరుచుకుపడి దాడులు చేసింది. అరగంటలోపే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అందరూ నిద్రపోతున్న వేళ..ఎలాంటి అలజడి లేకుండా భారత సైన్యం లక్ష్యం పూర్తి చేసింది. మూడో కంటికి తెలియకుండా…ఇంతకాలం భారత్ ఏంచేస్తుందో కూడా ఊహకందని విధంగా దాడులతో సమాధానం ఇచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందని అనడానికి లేదు. పాక్ నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా మన దాడులు మరింతగా ఉండే అవకాశం లేకపోలేదు. దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యాక అక్కడ ప్రశాంత వాతావణం ఏర్పడి, పర్యాటకం మళ్లీ పురివిప్పింది. దీనిని చెడగొట్టే లక్ష్యంతో పాక్ కుట్రలు పన్నుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తుతోంది. దరిమిలా ఉగగ్రవాద గ్రూపులు పెట్రేగుతున్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు దేశానికి రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి సాహసోపేత చర్యలకు పూనుకుంది. అక్కడ మళ్లీ పచ్చదనం వెల్లివిరిసింది. స్వేచ్ఛగా పౌరులు అక్కడకు వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అయితే వక్రబుద్ధితో ఉన్న పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి ఉసిగొల్పింది. ఈ క్రమంలో జరిగిన దాడే పహల్గామ్ ఊచకోతగా చూడాలి. ఇక ఎంతమాత్రం ఉపేక్షించమని భారత్చేసిన హెచ్చరికతో పాక్ దారికి రావాలి. లేకుంటే ప్రపంచ పటంలో పాక్ ఆనవాళ్లు కూడా ఉండవని గుర్తించాలి.

# 21 టార్గెట్‌లు..

మొదటిపేజీ తరువాయి..

అప్రకటిత యుద్ధం కొనసాగుతోందని అన్నారు. దాడుల సమయంలో మాజీ ఆర్మీ చీఫ్‌ల నుంచి ఈతరహా స్పందన రావడం గమనార్హం. పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన



తర్వాత భారత్ పెద్దఎత్తున విరుచుకుపడింది. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్ర పన్నినట్లు– భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టి.. 'ఆపరేషన్ సిందూర్ ' విజయవంతంగా నిర్వహించినట్లు– సైన్యం ప్రకటించింది. ఈ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖ మీడియాకు వెల్లడించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. తాజాగా ఈ విషయంపై కేంద్రం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ విలేకరులతో మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకుంది. పీఓకే, పాకిస్తాన్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలపై 24 దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవాదులు పదుల సంఖ్యలో మరణించారు. అయితే, ఈ దాడుల గురించి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రపంచదేశాలకు వివరించారు. భారతదేశానికి ఉద్రిక్తతల్ని పెంచే ఉద్దేశ్యం లేదని, ఒక వేళ పాకిస్తాన్ దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, దృఢంగా ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు– మిత్ర దేశాలకు వెల్లడించారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఎటాక్ చేసిన తర్వాత, అజిత్ దోవల్ యూకే, యూఎస్, సౌదీ అరేబియా, జపాన్, రష్యా, ఫ్రాన్స్‌లతో మాట్లాడారు. తాము ఉగ్రవాద స్థావరాలను మాత్రమే టార్గెట్ చేశామని, సామాన్య ప్రజలు, పాక్ ఆర్మీ ఆస్తులపై దాడులు నిర్వహించలేదని తెలిపారు. భారత్ తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానం గురించి దోవల్ తన సహచరులతో పంచుకున్నారు. భారత్‌కు ఘర్షణను పెంచే ఉద్దేశ్యం లేదని, కానీ పాకిస్తాన్ తీవ్ర తరం చేయాలనుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. దోవల్ అమెరికా ఎన్ఎస్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, యూకే జోనాథన్ పావెల్, సౌదీ అరేబియా ఎన్ఎస్ఏ ముసైద్ అల్ ఐబాన్, యూఏఈ అధికారి షేక్ తహ్నూన్, జపాన్ అధికారి మసటాకా ఒకానోలతో మాట్లాడారు. చైనా సీపీసీ సెంట్రల్ కమిటీ– పోలిట్ బ్యూరో సభ్యుడు, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి, ఫ్రెంచ్ అధ్యక్షుడి దౌత్య సలహాదారు ఇమ్మాన్యుయేల్ బోనేతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లంకాదహనంతో పోల్చారు. హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్‌లోని ఉగ్రదాడుల శిబిరాలపై భారత్ బుధవారం వేకువ జామున దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 50 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారన్నారు. మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సిబ్బంది లేకుండా దాడులు చేశారన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్తిసన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్నారు. ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి సత్తాచాటారన్నారు. పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతమైన దాడి చేశారని.. సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనికులకు అభినందనలు తెలిపారు. సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్‌నాథ్ సింగ్ ధన్యవాదాలు చెప్పారు. పహల్గాంలో అమాయకులను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని ఆరోపించారు. పహల్గాంలో అమాయక పౌరులను చంపిన వారినే మట్టు–బెట్టినట్లు– పేర్కొన్నారు. శత్రువుకు సరైన బుద్ధి చెబుతామన్నారు. దేశభద్రకు భంగం కలిగించే చర్యలను సహించమన్నారు. ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. లంకా దహనం చేసిన హనుమంతుడే మాకు ఆదర్శమని.. హనుమాన్ లంకా దహనం చేసినట్లే మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. భారత్ లక్ష్యం పాకిస్తాన్ కాదని.. ఉగ్రవాదులేనన్నారు. ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన భారత ఆర్మీని చూసి గర్విస్తున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై భారత బలగాల దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రస్తుత పరిస్థితులపై సమిక్ష నిర్వహించారు.

అనంతరం ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారత సాయుధ దళాలను చూసి గర్విస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఇక, ఆపరేషన్ సిందూర్ పై ఖర్గే మాట్లాడుతూ.. దేశ రక్షణ విషయంలో సైనికులు తీసుకొనే ప్రతి నిర్ణయానికీ కాంగ్రెస్ మద్దతు ఉంటుందని తెలిపారు.దేశ రక్షణ కోసం మనమంతా ఐక్యంగా ఉండాలని ఖర్గే అన్నారు. కాగా, భారత సాయుధ దళాలు.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని బహవల్‌పూర్‌లోని జైష్–ఎ–మొహమ్మద్ ప్రధాన స్థావరంతోపాటు– మురిడ్కేలోని లష్కరే–ఎ–తోయిబా వంటి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్షయంగా చేసుకుని మిస్సైల్స్ తో విరుచుకుపడ్డాయి. భారత సైనికుల దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించినట్లు– సమాచారం. పాక్ ఉగ్రమూకపై భారత ప్రభుత్వం చేపట్టిన మిలిటరీ యాక్షన్‌కు 'ఆపరేషన్ సిందూర్' సరైన పేరని.. పహల్గాం ఉగ్రదాడిలో చనిపోయిన నేవీ అధికారి వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ అభిప్రాయపడ్డారు. ఆమె ఓ ఆంగ్ల మీడియా సంస్థతో మాట్లాడుతూ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకొందని.. భవిష్యత్తులోనూ కొనసాగించి ఉగ్రవాదాన్ని అంతం చేయాలని కోరారు. ఉగ్రవాదాన్ని అంతం చేసి దేశానికి శాంతి తీసుకురావాలన్న లక్ష్యంతోనే నా భర్త రక్షణ దళాల్లో చేరారు. ఇప్పుడు ఆయన లేకపోయినా.. ఆ స్ఫూర్తి మాత్రం ఉంది. అమాయకుల ప్రాణాలు తీసి.. వారి కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసిన వారికి పడినశిక్ష చూసి ఆయన ఆత్మ శాంతించి ఉంటుంది. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలి. నాలాంటి పరిస్థితి మరే కుటుంబానికి రాకూడదని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పేరు సరిగ్గా సరిపోయింది. నాకు ఇటీ–వలే పెళ్లయ్యింది. నా జీవితాన్నివారు లాగేసుకొన్నారు. ఒక్క క్షణంలో నా జీవితం తల్లకిందులైంది. నాతోపాటు– చాలా మంది జీవితాలు దెబ్బతిన్నాయి. పురుషులు కూడా తండ్రిని, సోదరుడిని కోల్పోయారని మరోమారు దుఃఖించారు. నేను ఎంత బాధను అనుభవిస్తున్నానో చెప్పలేను. కానీ, ఈ చర్యతో కొంత ఊరట వచ్చింది. ఉగ్రవాదం అంతానికి ఇదే ఆరంభం. పహల్గాం ఉగ్రదాడిలో మృతులకు అమరవీరుల హోదా ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ పై హిమాన్షీ తండ్రి సునీల్ స్వామి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదులు బాధితులను వెళ్లి మోదీకి చెప్పమన్నారు. ఇప్పుడు మోదీజీ చెప్పారు. ప్రభుత్వం ఉగ్రవాదులకు తగిన జవాబు ఇస్తుందని నేను నా కుమార్తెకు చెప్పాను. పాక్‌పై దాడులను తాము స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

## భారత సైనిక పాటవానికి సెల్యూట్

మొదటిపేజీ తరువాయి..

ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టు-గా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపుదాడులు చేయడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ స్వాగతించారు. ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించేందుకు మరిన్ని దాడులుచేయాలన్నారు. ఈ ఆపరేషన్ సిందూర్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సానుకూలంగా స్పందించారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేయాలని చెప్పారు. జై హింద్.. ఆపరేషన్ సిందూర్ అని అసదుద్దీన్ ఒవైసీ పూర్తి మద్దతు పలికారు.



## కృష్ణా నీటి అక్రమ వాడకాలకు చెక్

మొదటిపేజీ తరువాయి..

పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి



వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్ఏ సూచించిందని చెప్పారు.అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు- వెల్లడించారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీ-ఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు-పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీ-ఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇక ముఖ్యంగా

# ఆపరేషన్ సిందూర్‌తో మసూద్ ఆజార్‌కు దెబ్బ

మొదటిపేజీ తరువాయి..

మసూద్ అజార్ సోదరి–ఆమె భర్త, మసూద్ మేనల్లుడు–అతడి భార్య, మేనకోడలు, ఐదుగురు చిన్నారులు మృతి చెందినట్లు– తెలుస్తోంది. ఈమేరకు జైషే వర్గాలను ఉటంకిస్తూ ఆ కథనాలు పేర్కొన్నాయి. వీరితో పాటు– అజార్ అత్యంత సన్నిహితులు నలుగురు మరణించినట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటనేదీ లేదు. భారత్ జరిపిన దాడుల్లో జైషే ప్రధాన కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహవల్‌పూర్ లోని మర్కజ్ సుబాన్‌పై భారత సైన్యం దాడి చేసింది. దీన్ని జైషే మహ్మద్‌కు ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలకు ఇక్కడే పథక రచన చేశారు. మసూద్ తన ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్–2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటు–ంబసభ్యులు కూడా దీనిలోనే ఉంటు–న్నట్లు– సమాచారం. దాదాపు 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు– తెలుస్తోంది. బుధవారం తెల్లవారుజామున పాకిస్తాన్, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు దాడులు నిర్వహించాయి. భారత సైన్యం జరిపిన దాడుల్లో తన కుటు–ంబానికి చెందిన 10 మంది సభ్యులు సహా మరో నలుగురు సహాయకులు మరణించారని జైష్–ఎ–మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ చెప్పారని బీబీసీ ఉర్దూ కథనాలు ప్రచురించింది. ఇక, పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని జైష్, లష్కరే–తొయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లతో సంబంధం ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై బుధవారం తెల్లవారుజామున 1.05 గంటలకు భారత్ దాడి చేసింది. చనిపోయిన ఉగ్రవాదుల కోసం పాకిస్థాన్ కన్నీరు కారుస్తోంది. వారి అంత్యక్రియలకు హాజరై భారతదేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న దృశ్యాలు బయటికొచ్చాయి. ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకుంటామని పాకిస్థాన్ నిరంతరం అబద్ధాలు చెబుతూనే ఉంటుంది.

మేమూ ఉగ్రవాదం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని మొసలి కన్నీరు కారుస్తూనే ఉండే పాక్ దుర్బుద్ధిని చాటుకుంది. పాక్ సైన్యానికి, ఉగ్రవాదులకు ఉన్న అనుబంధాన్ని ప్రపంచానికి తేటతెల్లం చేసింది. భారత వైమానిక దాడిలో మరణించిన లష్కరే తోయిబా ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉగ్రవాదులపై చర్య పేరుతో దాయాది దేశం ప్రపంచాన్ని ఎలా మోసం చేస్తుందో ఈ ఉదంతమే గుర్తు చేసింది.. భారత దాడిలో మృతి చెందిన ఉగ్రవాదుల కోసం పాకిస్థాన్ సైన్యం రోదిస్తోంది. లష్కరే తోయిబా ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అంత్యక్రియల ఊరేగింపులో పాకిస్థాన్ సైన్యం, పోలీసులు, ఐఎస్ఐ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఉగ్రవాదికి కన్నీటి వీడ్కోలు పలికారు. పాకిస్తాన్ ఆర్మీ అధికారులు శవపేటికల ముందు తలలు వంచి నిలబడి ఉన్న కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## భారత్‌తో ఉద్రిక్తతలు తగ్గాలన్నదే మా లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

చేపడుతామని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో పాటు పీవోకే లోని ఉగ్ర స్థావరాలను భారత్ నేలమట్టం చేసిన తర్వాత ఖవాజా స్పందించారు. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పాకిస్థాన్ విద్వేషాన్ని ఉసిగొల్పదనీ, కానీ ఒకవేళ రెచ్చగొడితే మాత్రం బదులిస్తామని ఆయన అన్నారు. భారత్‌పై ఎటువంటి చర్యలు తీసుకోబమని గత రెండు వారాల నుంచి స్పష్టం చేస్తున్నామని , ఒకవేళ తమపై దాడి జరిగితే మాత్రం, ప్రతిస్పందిస్తామని ఆయన అన్నారు. ఒకవేళ ఇండియా వెనుకడుగు వేయాలని భావిస్తే, ప్రస్తుత పరిస్థితిని శాంతింప చేసేందుకు పూర్తిగా ప్రయత్నిస్తామన్నారు. రెండు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు నిర్వహించే అంశం గురించి ఆయన స్పందించలేదు.

## పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

హైదరాబాద్,మే7(సాక్ష్యం): ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో దేశవ్యాప్తంగా గర్వభావాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'జై హింద్!' అంటూ ప్రారంభించిన ఆయన ప్రకటనలో, సాయుధ దళాల విజయంపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశ సరిహద్దుల్లో సైన్యం చూపిన ధైర్యాన్ని చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదని, నగరంలోని పరిస్థితులు పూర్తిగా అదుపులో ఉన్నాయని మంత్రి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల భద్రత చర్యలు చేపడుతోందని వెల్లడించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా, వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భారతదేశం అంతర్భాగంలో కానీ, సరిహద్దుల్లో కానీ మనం ఎప్పుడూ గెలవాలని, ఎప్పుడూ ధైర్యంగా ఉండాలని, ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే భద్రతా చర్యలకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. అంతర్గత భద్రత విషయంలో కేంద్రం కఠినంగా వ్యవహరించాలని కాంగ్రెస్ తీర్మానించినట్లు– తెలిపారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. చివరగా, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## పరస్పర చర్చలతో సమస్యలు పరిష్కరించుకోండి

మొదటిపేజీ తరువాయి..

సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది. సిమ్లా ఒప్పందం, లాహూర్ డిక్లరేషన్ ఆధారంగా ఇరు దేశాలు సమస్యను పరిష్కరించుకోవాలని కోరింది. 21వ శతాబ్దంలో రక్తం చిందించడం ఆమోదయోగ్యం కాదని అభిప్రాయపడింది. పాకిస్తాన్‌లోని బహవల్‌పూర్‌లోని సుభాన్ అల్లా మసీదుపై భారతదేశం జరిపిన దాడిలో తన కుటుంబంలోని 10 మంది సభ్యులు నలుగురు సన్నిహితులు మరణించారని పాకిస్తాన్‌లో నివసిస్తున్న మౌలానా మసూద్ అజార్ ప్రకటించాడు. అతను నాయకత్వం వహిస్తున్న ఉగ్రవాద సంస్థ – జైష్–ఎ–మొహమ్మద్ (జెఎం) బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, మృతుల్లో అతని అక్క, ఆమె భర్త, అతని మేనల్లుడు, అతని భార్య, ఒక మేనకోడలు ఇంకా అతని కుటుంబంలోని ఐదుగురు పిల్లలు ఉన్నారని పేర్కొంది. ఈ దాడిలో అజార్ సన్నిహితులు ముగ్గురు, వారిలో ఒకరి తల్లి మరణించారని కూడా ఆ బృందం తెలిపింది. ఇలా ఉండగా, ఫిబ్రవరి 2019లో జెఎం భారత్ లో ఆత్మాహుతి బాంబు దాడి చేసింది. ఇది భారత పాలిత కాశ్మీర్‌లో 40 మంది సైనికులను పొట్టనపెట్టుకుంది. ఇక తాజాగా పహల్గాం దాడి తర్వాత భారత్ యుద్ధం చేసి ఉగ్రమూకను అంతం చేయాలని కంకణం కట్టు–కుని ముందుకు సాగుతోంది.

## దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

ఈనెల 10వరకు విమాన రాకపోకలపై నిషేధం
విమానాలను రద్దు చేసిన పలు విమానయాన సంస్థలు
ఉద్రిక్తతల మధ్య కర్తార్‌పూర్ కారిడార్ మూసివేత

న్యూఢిల్లీ,మే7(సాక్ష్యం): పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు పాల్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత గగనతలంలో కొంత మేర కేంద్రం ఆంక్షలు విధించింది. దీంతో ఇప్పటికే అనేక విమాన సర్వీసులు రద్దయ్యాయి. బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, చండీగఢ్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిచి పోయాయి. ఈ నెల పదివారకు ఆయా విమానాశ్రయాల నుంచి రాకపోకలను నిషేధించారు. అలాగే విమానసర్వీసులను రద్దుచేశారు. ఈ క్రమంలోనే ప్రముఖ విమానాయాన సంస్థ ఇండిగో కీలక ప్రకటన చేసింది. మే 10వ తేదీ వరకు 165కు పైగా విమానాలను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. గగనతలంపై ఆంక్షల నేపథ్యంలో అమృత్‌సర్, బికనేర్, చండీగఢ్, ధర్మశాల, గ్వాలియర్, జమ్మూ, జోధ్‌పుర్, కిషన్‌గఢ్, లేహ్, రాజ్‌కోట్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల నుంచి మే 10వ తేదీ ఉదయం 5.30 గంటల వరకు 165కి పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికులు ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లను చూసుకోవాలని తెలిపింది. ఆయా విమాన ప్రయాణికులు రీషెడ్యూల్ లేదా టికెట్ క్యాన్సిల్ చేసుకునే సదుపాయం



కల్పిస్తున్నట్లు- వెల్లడించింది. ఇందుకు ఎలాంటి అదనపు ఛార్జీలు లేవని, క్యాన్సిల్ చేసుకుంటే పూర్తి రీఫండ్ కూడా ఇస్తామని పేర్కొంది.ఎయిర్‌ఇండియా కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. మే 10వ తేదీ ఉదయం వరకు శ్రీనగర్, జమ్మూ, లేహ్, జోధ్‌పుర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్, చండీగఢ్ ఎయిర్‌పోర్టులకు తమ విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు- వెల్లడించింది. ప్రయాణికులకు వన్-టైమ్ రీషెడ్యూల్ ఛార్జీల మినహాయింపు కల్పించింది. లేదా పూర్తి రీఫండ్ ఇస్తామని తెలిపింది. స్పైస్‌జెట్, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ విమనాలు కూడా రద్దయ్యాయి. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌జిల్లాలో డేరాబాబా నానక్ వద్ద ఉన్న కర్తార్‌పూర్ కారిడార్‌ను బుధవారం మూసివేసినట్లు- సీనియర్ అధికారి తెలిపారు. పంజాబ్‌లో గురుదాస్‌పూర్ జిల్లాలోని డేరాబాబా నానక్ మందిరాన్ని, పాకిస్తాన్‌లోని దర్బార్ సాహిబ్ గురుద్వారాలను కర్తార్‌పూర్ కారిడార్ కలుపుతుంది. ఈ కారిడార్‌ను నిలిపివేశామని, దర్బార్ సాహిబ్ గురుద్వారాను సందర్శించేందుకు యాత్రికులను అనుమతించరని అన్నారు. పాకిస్తాన్‌లోని గురుద్వారాలో ప్రార్ధనలు చేసేందుకు బుధవారం ఉదయం పలవురు యాత్రికులు కర్తార్‌పూర్ కారిడార్ చేరుకున్నారు. యాత్రికులందరినీ తిరిగి రావాల్సిందిగా ఆదేశించినట్లు- వెల్లడించారు. గురునానక్ దేవ్ 550వ జయంతి సందర్భంగా 2019, నవంబర్ 9న కర్తార్‌పూర్ కారిడార్‌ను ప్రారంభించారు. గురునానక్ అంతిమ విశ్రాంతి స్థలమైన గురుద్వారాకు అన్ని మతాలకు చెందిన భారతీయ యాత్రికులు ఏడాది పొడవునా వీసా లేకుండా ప్రయాణించేందుకు అనుమతి ఉంది. భారత్ మరియు పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. రోజుకు 5,000 మంది యాత్రికులు గురుద్వారాను సందర్శించవచ్చు.

# ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం



మొదటిపేజీ తరువాయి..

వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధి కారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు- అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పె÷ళ్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. -టెర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి



చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన దాడుల గురించి రాష్ట్రపతికి ప్రధాని వివరించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపు నిచ్చింది. గురువారం ఉదయం 11 గంటలకు జరగబోయే ఈ భేటీలో.. 'ఆపరేషన్ సిందూర్' తదనంతర పరిణామాలను ఆయా పార్టీల నేతలకు ప్రభుత్వం వివరించనుంది. జాతీయ భద్రత విషయంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు- సమాచారం. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు తదితరులు ఈ భేటీకి హాజరుకానున్నారు.

మరోవైపు భారత మెరుపుదాడులను విపక్ష నేతలు స్వాగతించారు. పాకిస్థాన్ ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఎలాంటి నిర్ణయాల-కై-నా తమ మద్దతు ఉంటు-ందని ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఈ మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ నిర్వహించనుంది. ప్రస్తుత పరిణామాలపై కాంగ్రెస్ నేతలు ఈ భేటీ-లో చర్చించనున్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లు, డీజీపీలు, ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష చేపట్టనున్నారు. ఈ భేటీ-కి జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్, సిక్కిం, పశ్చిమబెంగాల్ సీఎంలు, గవర్నర్లు, అధికారులు హాజరుకానున్నారు. ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసింది. ఇప్పటివరకు అక్కడ 80 మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్లు- వార్తలొస్తున్నాయి. బవహల్పూర్(జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు- తెలుస్తోంది.

# 'మిషన్ సంకల్ప్'



మొదటిపేజీ తరువాయి..

పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. 'మిషన్ సంకల్ప్' పేరిట ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలో భద్రతా బలాగాలు కొన్ని రోజులుగా కర్రెగుట్టను జల్లెడపడుతున్నాయి. ఈ గుట్టల్లో అగ్రనేతలు సహా 1000 మందికి పైగా మావోయిస్టులు ఉన్నట్లు బలగాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దాదాపు 24వేల మంది బలగాలు కర్రెగుట్టవైపు దూసుకెళు_న్నాయి. కొన్నిరోజులుగా కర్రెగుట్టలో కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలకు ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదు. దీంతో మావోయిస్టులు ఇక్కడి నుంచి వెళ్లిపోయి ఉంటారన్న ప్రచారం జరిగింది. ఇదే సమయంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు బలగాలకు తారసపడటం, భీకరంగా ఎదురు కాల్పులు జరగడం గమనార్హం. ఈ ఎదురు కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. భారీ ఎత్తున ప్రాణ నష్టం జరిగినట్లు తెలుస్తోంది. గుట్టల లోపలికి వెళు_న్న కొద్దీ మావోల స్థావరాలు ఇంకా ఎక్కువగా ఉంటాయని బలగాలు అనుమానిస్తున్నాయి. ఇదిలా ఉండగా, మంగళవారం భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక మహిళా మావోయిస్టు మృతి చెందగా ఆమె నుంచి 303 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలంలో లభించిన ఆనవాళ్ల ఆధారంగా ఈ ఎన్‌కౌంటర్‌లో చాలా మంది మావోలు పాల్గొన్నట్లు బలగాలు అనుమానిస్తున్నాయి. దీంతో ఘటనలో మరికొందరు మావోయిస్టులు మరణించడం లేదా గాయపడి ఉండవచ్చని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. 2026 మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను లేకుండా చేసే లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోంది. ఎట్టిన పరిస్థితుల్లోనూ వచ్చే ఏడాది మార్చి నాటికి లక్ష్యాన్ని చేరుకోవడంపై హోంమంత్రి అమిత్ షా స్పెషల్ ఫోకస్ పెట్టారు.కర్రెగుట్టలో కూంబింగ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం నాలుగు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, వీటిలో ఏప్రిల్ 24న మూడు మృతదేహాలు, మే 5న ఒకటి లభించాయని అధికారులు తెలిపారు.

## ఓ వైపు ఆపరేషన్ సింధూర్..

మొదటిపేజీ తరువాయి..

కాపాడుకోవాలో అన్న అంశంపై అవగాహన కల్పించాలని కేంద్రహోం శాఖ నిర్ణయించింది. దానిలో భాగంగా దేశవ్యాప్తంగా సాయంత్రం నాలుగు గంటలకు మాక్ డ్రిల్స్ ప్రారంభమయ్యాయి. ఈ మాక్ డ్రిల్స్‌లో పాల్గొనాలని ఆయా జిల్లా అధికార యంత్రాంగాలు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోమ్‌గార్డ్స్, ఎన్‌సీసీ కోర్, ఎన్‌ఎస్‌ఎస్, నెహ్రూయువ కేంద్ర సంఘటన్, కాలేజ్‌లు, స్కూల్ విద్యార్థులకు ఇప్పటికే కేంద్రం పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లోని 259 లొకేషన్లలో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. దాదాపు 50 సంవత్సరాల తర్వాత దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టడం గమనార్హం. కార్గిల్ యుద్ధ సమయంలో అవి సరిహద్దు జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ వంటి సరిహద్దు రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. ఈ సారి మాత్రం దేశవ్యాప్తంగా కీలక ప్రదేశాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. శత్రు యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లు




దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం వీటిని నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సైరన్ మోతలు వినిపించాయి. హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్‌ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్ డీఓ, మౌలాలి ఎన్‌ఎఫ్‌సా÷ఖలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు- ఈ కార్యక్రమం కొనసాగింది.

## మావోయిస్టు నేతలు రమేష్, జగన్ హతం

మొదటిపేజీ తరువాయి..

జరుగుతున్న గాలింపులతో అక్కడి నుంచి మావోయిస్టులు ఏఓబీలోకి ప్రవేశించారనే సమాచారం అందడంతో అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. గతనెల 29న కొయ్యూరు మండలం కాకులమామిడి, కంతారం ఆటవీప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య ఒకేరోజు ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మావోయిస్టులు చిక్కకపోయినా ఘటనా స్థలంలో విప్లవ సామగ్రితోపాటు ఎస్‌ఎల్డీర్ తుపాకీ లభ్యం కావడంతో ఈ ప్రాంతంలో కీలక నేత ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఎస్పీ అమిత్ బర్దార్, ఓఎస్డీ జగదీష్ నేతృత్వంలో భారీ ఎత్తున బలగాలను మోహరించి గాలింపు చర్యలను విస్తృతం చేశారు. కొయ్యూరు-వై.రామవరం మండలాల సరిహద్దుల్లో యార్లగడ్డ పంచాయతీ శేషరాయి సమీపంలోని అటవీప్రాంతంలో బుధవారం మావోయిస్టులు, పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఇందులో మావోయిస్టు కీలక నేత జగన్ తోపాటు, డివిజనల్ కమిటీ సభ్యుడు రమేష్ మృతిచెందారు. ఈ ఎదురుకాల్పుల నుంచి కొంతమంది కీలక నాయకులు తప్పించుకున్నారని పోలీసులు భావిస్తున్నారు.



# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి





రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భధ్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భధ్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## చిరుతల్లాంటి మహిళా ఆఫీసర్లు

న్యూఢిల్లీ,మే7(సాక్ష్యం): జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ మెరుపు దాడి చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వహించగా.. దాదాపు 100 మంది వరకు ఉగ్రవాదులు హతమైనట్లు- తెలుస్తోంది. భారత్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై బుధవారం ఉదయం విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వివరాలు వెల్లడించారు. మిస్రీతో పాటు ఇద్దరు మహిళా అధికారులు కూడా ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. భారత చరిత్రలోనే తొలిసారిగా ఇద్దరు మహిళా అధికారులు సైనిక్ ఆపరేషన్‌పై అధికారిక విలేకరుల సమావేశానికి నాయకత్వం వహించారు. ఇప్పుడు వీరిద్దరి గురించే యావత్ భారత్ చర్చించుకుంటోంది. కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఈ క్లిష్టమైన ఆపరేషన్ గురించి చెప్పుకొచ్చారు. ఈ ఇద్దరు మహిళా అధికారులు ఎవరన్నది



ఆసక్తి కలిగిస్తోంది. పైలెట్ కావాలన్నది వ్యోమికా సింగ్ కల. అందుకోసం ఎంతో కష్టపడ్డారు కూడా. ఇంజనీరింగ్ పూర్తి చేసిన వ్యోమికా.. తన కలను తీర్చుకునే దిశగా అడుగులు వేశారు. ఇందులో భాగంగానే 2004లో ఐఏఎఫ్‌లో చేరారు. 2017లో వింగ్ కమాండ్ హోదా పొందారు. డిసెంబర్ 18, 2019న ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదా పొందారు. అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో కూడా చేతక్, చీతా హెలికాప్టర్లను వ్యోమికా సింగ్ నడిపి రికార్డు సృష్టించారు. వైమానికి రంగంలో ఎంతో పేరు పొందారు. హై-రిస్క్ ఫ్లయింగ్ ఆపరేషన్లలో వ్యోమికా సింగ్ సేవలందించారు. సోఫియా ఖురేషీ స్వస్థలం గుజరాత్. 1990లో సోఫియా సైన్యంలో చేశారు. కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌కు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ సోఫియా ఖురేషి.. 2016లో పుణెలో జరిగిన ఎక్సర్‌సైజ్ 18 పేరిట భారత ఆర్మీకి చెందిన బృందానికి నాయకత్వం వహించి తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఇందులో 18 దేశాలు పాల్గొనగా.. కేవలం భారత్ బృందానికి మాత్రమే మహిళ నాయకత్వం వహించారు. ఆమెకు పీస్ కీపర్‌గా ఎంతో అనుభవం ఉంది. 2006 కాంగోలో పీస్ మిషన్‌కు ఆమె అందించిన సహకారం ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వకారణం. మూడు దశాబ్దాలకు పైగా భారత సైన్యానికి సేవలందించారు. ఆమె రాజీలేని వైఖరి, నిర్భయ ప్రయత్నాలతో ఎన్నో ప్రశంసలను అందుకున్నారు. అలాగే దేశ యువతను భారత సైన్యంలో చేరాలని కూడా సోఫియా ఖురేషి పిలుపునిచ్చారు.

## వృద్ధ దంపతుల హత్య కేసును ఛేదించిన మేడ్చల్ అల్వాల్ ఎస్.ఒ.టి. పోలీసులు

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే 7 (సాక్ష్యం న్యూస్)

అల్వాల్ సర్కిల్ అల్వాల్ డివిజన్ లోని సూర్య నగర్ కాలనీలో ఈ నెల నాలుగో తేదీన జరిగిన వృద్ధ దంపతుల హత్య కేసును చేదించిన మేడ్చల్, అల్వాల్ ఎస్. ఒ.టి. పోలీసులు. ఈ సందర్భంగా పేట్ బషీరాబాద్ డీసీపీ ఆఫీసులో ప్రెస్ మీట్ కార్యక్రమంలో ఏసీపీ కె. రాములు మాట్లాడుతూ నిందితుడు చింతకింది అనిల్ బొల్లారం ఏరియాలో నివసిస్తున్నాడని నిందితుడు 2003 నుండి తన బాల్య వయసు నుండి దొంగతనాలకు అలవాటు పడి జువినల్ హోమ్ కూడా వెళ్లి వచ్చినాడని ఇతనిపై దాదాపు 29 కేసుల వరకు ఉన్నాయని 2013 సంవత్సరంలో ఒక మహిళను మానభంగం చేసి హత్య చేసిన కేసులో అల్వాల్ పోలీస్ స్టేషన్ నుంచి చర్లపల్లి జైలుకు వెళ్లి బయటకు వచ్చి 2016 సంవత్సరంలో బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో పదహారేళ్ల బాలికను రేప్ చేసి హత్య చేసిన కేసులో కూడా చంచల్ గూడ జైలుకు వెళ్లి వచ్చాడు ఆ కేసులలో అతనికి లైఫ్ కన్విక్షన్ పడినది తర్వాత తేదీ 26- 4-2025 నాడు హైకోర్టు ఉత్తర్వుల మేరకు జైలు నుండి విడుదల అయిన తర్వాత మళ్లీ దొంగతనములు చేద్దామని సూర్య నగర్ కాలనీలోనే చాలాచోట్ల రోజు రాత్రిపూట తిరగడము ఉదయాన్నే బస్సు ఎక్కి ఇక్కడ పోలీసు వారు గుర్తుపడతారని సిబిఎస్ బస్ స్టాండ్ కి ఉదయం వెళ్లి పడుకోవడం ఇలా వారం రోజుల నుండి నిందితుడు అల్వాల్ ఏరియాలో రాత్రిపూట



దొంగతనాలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాడని తేదీ 02-05-2025 రోజున రాత్రి సూర్యా నగర్ లో తిరుగుతూ తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఒక ఇంటి లోనికి వెళ్లి తాళం పగలగొడుతుండగా ఇంటివాళ్లు నిద్ర లేవడంతో అక్కడనుండి నిందితుడు పారిపోయాడని తర్వాత తేదీ 03-05-2025 రోజున రాత్రి 11 గంటల:30 నిమిషాల సమయంలో సూర్య నగర్ కాలనీలో తిరుగుతుండగా ఒక రేకుల రూములో లైట్ వేసి ఉండడం చూసిన నిందితుడు తలుపు వద్దకు వెళ్లి తలుపు కు ఉన్న చిన్న రంధ్రం నుండి లోపలికి చూడగా ఇద్దరు వృద్ధ దంపతులు నిద్రపోతున్న సమయంలో గడియ ఓపెన్ చేసి అక్కడ బయట ఉన్న ఒక సెంట్రింగ్ కర్రను తీసుకొని లోనికి ప్రవేశించి కర్ర సహాయంతో వాళ్ళిద్దరి తలలపై బలంగా కొట్టి వాళ్లను చంపేసి ఆమె ఒంటిపై ఉన్న బంగారం వెండి పట్టగొలుసులు ఇంట్లో ఉన్న నగదును దొంగిలించుకొని అక్కడి నుండి పారిపోయాడని తెలిపారు. దంపతుల హత్య కేసును సవాల్ గా తీసుకున్న మేడ్చల్, అల్వాల్ ఎస్.ఓ. టీ. పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి దాదాపు 100 కెమెరాలు పరీక్షించి అతడు పాత నేరస్తునిగా గుర్తించి 06-05-2025 రోజున మధ్యాహ్నం టెక్నికల్ డాటా ద్వారా కృష్ణానగర్ కాలనీ, అల్వాల్ లో పట్టుకోవడం జరిగిందని అతని వద్ద నుండి 2 సెల్ ఫోన్స్, బంగారం, వెండితోపాటు 20వేల నగదు పట్టుకున్నారు. నిందితుని పట్టుకోవడంలో డి. శ్రీనివాస్ డిసిపి ఎస్ఓటి మేడ్చల్ జోన్, కె. పురుషోత్తం అడిషనల్-మేడ్చల్ పర్యవేక్షణలో ఎం. రాహుల్ దేవ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అల్వాల్ ఆధ్వర్యంలో జి. తిమ్మప్ప డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అల్వాల్ పోలీస్ స్టేషన్, దాలి నాయుడు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిసిఎస్ మేడ్చల్, ఆర్. శ్యాంసుందర్ రెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ఓటి మేడ్చల్ వీరి నేతృత్వంలోని క్రైమ్ సిబ్బంది నేరస్థుడిని చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. కేసును చేదించడంలో పాల్గొన్న పోలీస్ సిబ్బందికి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన రివార్డులు అందజేయడం జరుగుతుందని డీసీపీ తెలిపారు.

## ఎర్త్ ఫౌండేషన్ జనగామ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత ఓబులకేశ్వపూర్...

బహుమతులు ప్రదానం చేసిన జనగామ ఎమ్మెల్యే పల్లా..

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

జనగామ జిల్లా కేంద్రంలో ఎర్త్ ఫౌండేషన్ జనగామ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఎర్రగొల్లపహాడ్ వి ఎస్ ఓబులకేశ్వపూర్ గ్రామాలకు జరగగా బుధవారం రోజున ఓబులకేశ్వపూర్ విజేతగా





నిలిచింది, రెండవ బహుమతి ఎర్రగొల్లపహాడ్ గ్రామం గెలుచుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై యువత గంజాయికి, బెట్టింగ్ కు బానిస కాకుండా ఎర్త్ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజమౌళి, డాక్టర్ ప్రీతి దయాళ్, జారిపోతుల పరిశరామ్, మాజీ కౌన్సిలర్లు ముత్యాల దయాకర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సురేష్ రెడ్డి, మాషి, గుర్రం నాగరాజు, కొమ్ము రాజు, సంపత్, కృష్ణ, వి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నల్ల రాహుల్, కౌశిక్, బిట్ల చిన్న, నిహారిక, స్వప్న, ఎర్త్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# అప్పుల బాధతో ఉన్నప్పటికీ సంక్షేమ ఫలాలు అమలు

**పేదవారి కళను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం.**

**అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.**

**రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

ములుగు ప్రతినిధి మే 07(సాక్ష్యం న్యూస్)

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం







ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నాగారం నుండి పాయబట్ల వరకు 400 లక్షలు తో బి.టి రోడ్డు నిర్మాణ పనులు, 150 లక్షల అంచనా విలువ తో వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఎద్చర్లపల్లి నుండి ముత్తారం వరకు 300 లక్ష తో బి.టి. రోడ్డు నిర్మాణం పనులను శంకుస్థాపనలు, 14 లక్షలతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనము ను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ , ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి ప్రారంభించినారు. అనంతరం కొంగాల గ్రామం 57 మందికి , నాగారం గ్రామం 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. అనంతరం వెంకటాపురం మండలం కేంద్రం లో అంచనా విలువ 60 లక్షల నిధులతో ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ (పి.ఆర్) కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి శంకుస్థాపన చేశారు. పాత్రపురం గ్రామంలోని రైతు వైదిక లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, వాజేడు, వెంకటాపూరం మండలాలలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు. గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుందని అన్నారు. నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలను పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరిచినప్పటికీ నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేదల కన్నీళ్లను చూడచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం. భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు. భద్రాచలం నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం వాజేడు, వెంకటాపురం మండలాలలో జరిగిన పలు కార్యక్రమాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. తన నియోజకవర్గం పరిధిలోని వాజేడు, వెంకటాపురం మండలాలలోని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలు ఉన్నారని వారందరికీ దశలవారీగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తాను ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని అన్నారు. వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు. ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమములలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి ఎమ్మెల్యే చెప్పేది ఒకటి చేసేది మరొకటిగా ఉంది

**అసలైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి**

**పాలకుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు**

**ఎమ్మెల్యే స్పందించి పక్షపాతం లేకుండా చూడాలి**

**బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రాపాక శ్రీశైలం, నియోజకవర్గం అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ ఆగ్రహం**

పాలకుర్తి, మే 07(సాక్ష్యం న్యూస్):

పాలకుర్తిఎమ్మెల్యే యశస్విని రెడ్డి చెప్పేది ఒకటి చేసేది మరొకటిగా ఉందని, నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అనేక అవకతవకలు జరుగుతున్నా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రాపాక శ్రీశైలం, నియోజకవర్గం అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని శివం గార్డెన్లో పత్రికా విలేకరుల సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన చాపాక డాక్టర్ రాపాక శ్రీశైలం మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెప్పేది ఒకటి చేసేది మరొకటిగా ఉంది అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు విషయంలో పక్షపాతం లేకుండా పార్టీలకతీతంగా అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని చెప్తున్నారు కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఇదివరకే ఇండ్లు ఉన్నవారికి అనర్హులకు పార్టీ కార్యకర్తలకు పార్టీ అభిమానులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆరోపణలు వస్తున్నాయి అని,ఈక్రమంలో ఈ విషయాన్ని బహుజన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బిఎస్పీ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు విషయంలో అవకతవకలకు అవకాశం లేదని ప్రచారం చేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం మరో విధంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జరుగుతుంది అని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జరిగిన విధానాలను చూస్తుంటే అసలైన అర్హులను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు వారి అనుచరులకు మాత్రమే మొదటి ప్రాధాన్యత ఇచ్చినట్టుగా ఇప్పటికే రికార్డులలో స్పష్టంగా కనబడుతుందని ఈ విషయంపై ఉన్నతాధికారులు జిల్లా స్థాయి నుంచి ప్రత్యేకంగా విచారణ చేపట్టి నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు పార్టీలకతీతంగా పక్షపాతం లేకుండా అందివ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామని ప్రసాద్ తెలిపారు. లేకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బండిపల్లి యాదగిరి, తొర్రూర్ మండల ప్రెసిడెంట్ ఈదునూరి శ్రీకాంత్, బండిపెల్లి రమేష్, రవికుమార్ పాల్గొన్నారు.



## ప్రవీణ్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా :ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

జనగామ పట్టణంలోని బిఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉ





ంటా..ఆయన ఆకస్మిక మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచలో జరిగిన పానుగంటి ప్రవీణ్ దశదిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై ప్రవీణ్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రవీణ్ పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారు..అతడు పార్టీ బలోపేతానికి కృషి చేసాడు. అలాంటి నాయకుడు మరణించడం పార్టీకి తీరని లోటు..ప్రవీణ్ కుటుంబానికి ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది.. ఈ సందర్భంగా ప్రవీణ్ కుటుంబానికి ఎమ్మెల్యే గారు రూ. 2లక్షలు, పట్టణ అధ్యక్షులు తాళ్ల సురేష్ రెడ్డి రూ. 1లక్ష, పలువురు మొత్తం నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సాయం రూపంలో ఆర్థిక సహాయాన్ని ఫిక్స్ డిపాజిట్ చెక్కు రూపంలో వారికి అందజేశారు. ఇక ప్రవీణ్ సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయి..ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 333 వ ఆరాధన మహోత్సవం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా కేంద్రంలో శ్రీ సంతోషిమాత ఆంజనేయ స్వామి దేవస్థానం లో కొలువైన కాలజ్ఞాన కర్త విశ్వబ్రాహ్మణ కులదైవం అయినటువంటి శ్రీ గోవిందామాంబ సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 333 వ ఆరాధన జయంతి మహోత్సవాన్ని



బుధవారం రోజున అంగరంగ మహా వైభవంగా నిర్వహించినారు ముందుగా స్వామివారు అమ్మవార్ల విగ్రహాల కు ఆలయ ప్రధాన అర్చకులు పారునంది శ్రీనివాస్ శర్మ గారి కరకమలములచే అభిషేకము అలంకరణ పూజాది కార్యక్రమాలు నిర్వహించగా. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ దీగోజు విజయ నరసింహ చారి దంపతులు కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు అనిత సాంబాచారి దంపతులు మరియు ఉపాధ్యక్షులు బత్తోజు మహేశ్వరి సిద్ధిరాములు దంపతులు అలాగే సంఘ పెద్దలు మైలారం రేణుక దామోదరచారి దంపతులు, చెల్లోజు కీర్తన నవీన్ చారి దంపతులు, మంద్రోజు ఉమారాణి కర్ణాకర్ దంపతులు, కాసోజు జ్యోతి సంతోష్ దంపతులు, ముమ్మాడి సంతోషిని గణేష్ దంపతులు మరియు చాలామంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు.

## భారత సైనికులు చేస్తున్న యుద్ధానికి ఎర్త్ ఫౌండేషన్ జాతీయ జెండాల ప్రదర్శనతో మద్దతు..

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
పాకిస్తాన్ ఉగ్ర సంస్థలపై భారత సైనికులు చేస్తున్న యుద్ధానికి మద్దతుగా బుధవారం రోజున జనగామ జిల్లా కేంద్రంలో ఎర్త్ ఫౌండేషన్ జాతీయ జెండాలతో నినాదాలు చేస్తూ దేశం కోసం అవసరమైతే యుద్ధంలో పాల్గొనడానికి కూడా సిద్ధం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ ప్రీతి దయాళ్ పాల్గొని యువత దేశం కోసం ఆలోచించి, సైనికులకు మద్దతుగా కార్యక్రమాలు నిర్వహించేలా ఎర్త్ ఫౌండేషన్





చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం అని తెలిపారు, యువత మాదకద్రవ్యాల జోలికి, బెట్టింగ్ జోలికి పోకుండా భవిష్యత్తు బాగుపడేలా , ఉన్నత లక్ష్యాలను సాధించాలనే పట్టుదలతో ముందుకు పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు, ముద్రబోయిన రాజు, ఆంజనేయులు, నల్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో హామీ నెరవేరుతుందా? వెంకంపాహాడ్‌లో ఉత్కంఠ..!!

**మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో**

**కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.**

**నిజమైన పేదలకు ఇళ్లు అందేలా చూడాలని గ్రామస్తులు ఎంపీడీవోకి ఫిర్యాదు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 07 (సాక్ష్యంన్యూస్ ):
మహబూబాబాద్ జిల్లా, వెంకంపాహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ రచ్చకు దారితీసింది. కాంగ్రెస్ నాయకులు తమ పలుకుబడిని ఉపయోగించి ఇళ్లను తమకు అనుకూలమైన వారికి కేటాయిస్తున్నారని



గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు మేం చెప్పినట్టే చేయాలి అంటూ కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ హుకుం జారీ చేయడం, మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని ఎమ్మెల్యే పేరు చెప్పి బెదిరించడం గ్రామస్తుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఇందుకేనా మేము ఎమ్మెల్యేని గెలిపించుకున్నది అంటూ గ్రామస్తులు నిలదీస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తుంటే,మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వెంకంపాహాడ్ గ్రామంలో మాత్రం కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ భూమి ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తూ, నిజమైన పేదలను విస్మరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే నుండి ఇళ్లు తీసుకొచ్చుకున్నానని, మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇల్లు ఇస్తాం, మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ బెదిరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి, విచారణ జరిపి నిజమైన పేదలకు ఇళ్లు అందేలా చూడాలని గ్రామస్తులు ఎంపీడీవోకి ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో సానుకూలంగా స్పందించి, విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తప్పెట్ల వెంకన్న, తప్పెట్ల విజయ్, తప్పెట్ల అర్జున్, తప్పెట్ల ఎల్లయ్య, తప్పెట్ల గాంధీ, తప్పెట్ల మల్లయ్య పాల్గొన్నారు.

# తారా కళాశాలలో జిల్లాస్థాయి దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో 2025 బి 26 సంవత్సరానికి గాను డిగ్రీలో ప్రవేశాన్ని పొందుటకు జిల్లాస్థాయి దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసెస్ రత్న ప్రసాద్ మరియు దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ జగదీశ్వర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపినారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించి దోస్తు ప్రకటన వెలుబడిందని ,దోస్త్ ద్వారా డిగ్రీలో ప్రవేశాలను పొందుటకు ఇంటర్మీడియట్ పాస్ అయిన అభ్యర్థులు ఎస్ఎస్సి మెమో ఇంటర్మీడియట్ మెమో ఆధార్తో లింక్ చేయబడిన పని చేస్తున్న మొబైల్ నంబరు కుల ధ్రువీకరణ పత్రము ఆదాయ ధ్రువీకరణ పత్రము ఆధార్ కార్డు లతో మీకు దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రాలలో లేదా ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని తెలిపినారు. దోస్తు రిజిస్ట్రేషన్ లలో ఎదురయ్యే ఇబ్బందులను తొలగించుటకు తారా కళాశాలలో ప్రత్యేకంగా హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపినారు. దోస్తు అడ్మిషన్లకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే తారా కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా హెల్ప్ లైన్ సెంటర్ ను సంప్రదించాలని కోరినారు. తారా ప్రభుత్వ కళాశాల తెలంగాణ రాష్ట్రంలోని ప్రధానమైన కళాశాలలో ఏ ప్లస్ గ్రేడ్ పొందిన కళాశాలని, ఈ కళాశాలలో విద్యతో పాటు విద్యార్థులకు ఎన్సిసి ఎన్ఎస్ఎస్ స్పోర్ట్స్ విభాగాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని, కావున ఇంటర్మీడియట్ పాస్ అయిన అభ్యర్థులు లో బిఎ బీకాం బీఎస్సీ కోర్సులలో చేరుటకు తారా కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరినారు.
దోస్త్ అడ్మిషన్లు ఈ సంవత్సరము మూడు దఫాలుగా మాత్రమే జరుగుతాయని మొదటి పేస్ ఈనెల మూడవ తేదీ నుండి 21 తేదీ వరకు రిజిస్ట్రేషన్లు ఉంటాయని, రెండవ పేస్ 3బి5 2025 నుండి 8 6బి 2025 వరకు రిజిస్ట్రేషన్లు ఉంటాయని, అదేవిధంగా చివరి పేస్ అయినా మూడవ ఫేసులో జూన్ 23, 2025 నుండి జూన్ 28, 2025 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతాయని తెలిపినారు. కావున విద్యార్థులు దీనిని గమనించి వారికి సమీపంలో ఉన్న మీసేవ కేంద్రాల ద్వారా దోస్త్ అప్లై చేసుకుని డిగ్రీలో అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపినారు. దోస్త్ అడ్మిషన్లకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే 94410 69020, 798923 9115 నంబర్లను సంప్రదించాలని కోరినారు.

## రైతుల వరి ధాన్యాన్ని త్వరిత గతిన కొనుగోలు చేయాలి

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్


నర్సంపేట మే7 (సాక్ష్యం న్యూస్ ) :
రైతుల వరి ధాన్యాన్ని త్వరిత గతిన కొనుగోలు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టి కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలని కుంటి సాకులతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తాత్సారం చేయవద్దని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే మిల్లర్లపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఎంసిపిఐ యు ప్రతినిధి బృందం వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి లోని రెండు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులను ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా ఉన్నాయని కనీస వసతులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సరైన విధంగా పంటలను ఆరబెట్టుకోవడానికి తూర్పార పట్టడానికి స్థలం లేక రోడ్డుపైనే వరిధాన్యాన్ని ఆరబోసుకొని గాలి దుమారం అకాల వర్షాలతో రైతులు పండించిన పంటను కాపాడుకోవడానికి అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. ఇప్పటికైనా తక్షణమే రైతులు పండించిన వరి ధాన్యాన్ని కుంటి సాకులు చెప్పకుండా రైతులకు సరిపడా గన్ని సంచులను ఇచ్చి కొనుగోలు చేసి రైస్ మిల్లర్ల వద్ద ఎలాంటి దోపిడి జరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులను పరదాలను తూర్పారబట్టే యంత్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో కానీ రైసు మిల్లుల వద్ద కానీ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వ యంత్రాంగం తగిన విధంగా స్పందించకపోతే తగిన విధమైన పోరాట కార్యాచరణ తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రచార ఆర్భాటాలు మాని క్షేత్రస్థాయిలో రైతులకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసుంభ బాబురావు డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ లతోపాటు రైతులు కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా రైతు బిడ్డ చీపురు శెట్టి శ్రీనివాస్ ఓయూ డాక్టరేట్

సికింద్రాబాద్, సాక్ష్యం మే 7
పెద్దపల్లి జిల్లా రంగాపురం గ్రామంలోని ఒక రైతు కుటుంబంలో జన్మించి హైదరాబాద్ లో స్థిరపడిన చీపురుశెట్టి శ్రీనివాస్ కు ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల విభాగం లో డాక్టరేట్ ప్రదానం చేసింది. డా. శ్రీనివాస్ హైదరాబాద్ లోని నిజాం కాలేజ్ లో ఎ%శ%ఎ. ఇంగ్లీష్ పూర్తైన వెంటనే ఎవెన్యూ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ ను స్థాపించి గత ఇరవై ఐదు సంవత్సరాలుగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్కిల్స్ లో శిక్షణ ఇస్తున్నారు. ఎంఏ. ఇంగ్లీష్ ఎంట్రెన్స్ ట్రైనింగ్ ద్వారా వేలాది మంది విద్యార్థులను రాష్ట్రంలోని, దేశంలోని వివిద స్టేట్, సెంట్రల్ యూనివర్సిటీలకు పంపుతున్నారు. ప్రతి సంవత్సరం తన ట్రైనింగ్ ద్వారా వందలాది మందికి ఇంగ్లీష్ సెట్, నెట్ లో క్వాలిఫై కావడం లో కీలక పాత్ర పోషిస్తున్నారు. అంతే కాకుండా డీఎస్సీ, టిజిటి, పిజిటి, జేఎల్, పిఎల్, డిఎల్ కోచింగ్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లోని వేలాది మంది అభ్యర్థులను ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా, లెక్చరర్లు గా తీర్చిదిద్దుతున్నారు. ప్రస్తుతం ఎవెన్యూ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ నిర్వహణతో పాటు సివిఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల విభాగం నుండి డాక్టరేట్ పొందడం చాలా ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ చీపురు శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల విభాగానికి, తన రీసెర్చ్ సుపర్వైజర్ ఆచార్య శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింతగా పెంచిందని ఆయన అన్నారు.



# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జాటోతు స్వామి నాయక్ కు ఆర్థిక సహాయం

ఖానాపురం మే7 (సాక్ష్యం న్యూస్ ) :
నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఫౌండర్, బ్లడ్ డోనర్, బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) ఆధ్వర్యంలో దాతల సహకారంతోరోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జాటోతు స్వామినాయక్ కురూ12వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా స్విమ్మర్ రాజు మాట్లాడుతూ ఖానాపురం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన జాటోతు స్వామి నాయక్ మిల్లు గుమస్తాగా పని చేస్తున్నాడు. స్వామి నాయక్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ముఖానికి బలమైన దెబ్బ తగలడంతో డాక్టర్లు ప్లాస్టిక్ సర్జరీకి ఒక లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడం తో ఆర్థిక స్తోమతలేని బాధితుడికి అండగా యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి అద్వర్యంలో దాతల నుంచి విరాళాలు సేకరించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమానికి ఆర్థికంగా సహాయ సహకారలు అందించిన వరంగల్ పోలీస్ శాఖ వారికి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు, రక్తదాతలకు, నా యొక్క మిత్రులందరికీ ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈకార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, బిటుకూరి యాకయ్య, శివకృష్ణ, రాజన్న, షేక్ వహీద్ అహ్మద్, బెల్లం వీరేందర్, కన్నె నరేష్, తిప్పని శేషు కుమార్, స్వప్న, సృజన్, హరి ప్రసాద్, అరుణ్ కుమార్, అశోక్, మహేష్, చిరంజీవి, రాజేంద్రప్రసాద్, శ్రీధర్, నాగరాజు, ప్రదీప్, నవీన్, రాజు, గుండాల ప్రసూన, పంచాక్షరి, నీలా, మమత, మౌనిక, మానస, రమేష్, అభినందన్, రాజేంద్రప్రసాద్, మోహన్, రజిన్ కుమార్, శరత్ చారి, నరేష్, రామకృష్ణ, సృజన, జ్యోతి, భావన, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాదవ రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యలున్న ప్రతి ఒక్కరైతు గ్రామ రెవెన్యూ సదస్సును వినియోగించుకోవాలి

**భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య ప్రజలకు భూ సమస్యలు పరిష్కారం అవుతాయి**

**దంతాలపల్లి మండలం పైలెట్ ప్రాజెక్టు ద్వారా రైతులకు వేగంగా ఉచిత సేవలు**

**ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి, రైతులకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి**


**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 7 (సాక్ష్యం న్యూస్):
భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య ప్రజలకు భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలనీ, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ మరిపెడ మండలం అబ్బాయి పాలెం, ఎల్లంపేట, దంతాలపల్లి మండలం రామవరం, వేములపల్లి, వంతడపుల, నరసింహులపేట, ఉగ్గంపల్లి చిన్న గూడూరు మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమలులో జిల్లాలోని దంతాలపల్లి మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయినందున అక్కడ నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆయన





పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య రైతులకు ప్రజలకు వేగంగా ఉచిత సేవలు అందించడం జరుగుతుందని, జిల్లాలో భూభారతి నూతన చట్టం గ్రామసభలు దరఖాస్తుల స్వీకరణ లో పైలెట్ ప్రాజెక్టుగా మండలం ఎంపిక అయినందున ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెవెన్యూ గ్రామ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి ఆన్లైన్ నమోదు చేసి వారికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులకు పంపి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు సాగుతున్నామని, ఈ అవకాశాన్ని రైతులు అధిక సంఖ్యలో హాజరై తమ దరఖాస్తులను సమర్పించడం జరుగుతుందని అన్నారు. పూర్తిగా ఉచిత దరఖాస్తుల నమోదు ప్రక్రియ, ఆన్లైన్ వివరాలను యంత్రాంగమే సిద్ధం చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తెలిపిన సూచనల ప్రకారం గ్రామ రెవెన్యూ సభలను చేపట్టడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేసవి తీవ్రత నేపథ్యంలో కావాల్సిన త్రాగునీరు, టెంట్, చైర్స్ తదితర సౌకర్యాలను కల్పించామని తెలిపారు. మండలంలో ఇంకా భూ సమస్యలు ఏమైనా ఉన్నా రైతులు సంబంధిత గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని, పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా చేపట్టిన ఈ గ్రామ సదస్సులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూన్ నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ కోరారు. ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖ (ప్యాక్స్) ఆధ్వర్యంలో నడుస్తున్న



అబ్బయ్యపాలెం, ఎల్లంపేట, రాజవరం, వేములపల్లి, ఐకెపి ఆధ్వర్యంలో నడుస్తున్న వంతడుపుల , ఉగ్గంపల్లి గ్రామాలలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఎఫెక్యూ నామ్స్, నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల యొక్క వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేవిధంగా సంబధిత కేంద్రం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్స్ , గన్ని సంచులు, కావలసిన అన్ని సౌకర్యాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. రవాణా చేయు సందర్భంలో లారీలు, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలనీ ఏలాంటి జాప్యం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, స్థానిక తహసిల్దార్లు, సైదులు, సునీల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఆపరేషన్ సిందూర్.. బలగాలకు పవన్ సెల్యూట్

## మోడీ నాయకత్వంలో ఉగ్రవాదం అంతానికి బాసట
## సైనిక చర్యలపై ఎవ్వరూ అతిక్రమించి పోస్టులు పెట్టరాదు
## పెడితే ఖబర్దార్ అని హెచ్చరించిన పవన్ కళ్యాణ్

హైదరాబాద్,మే7(సాక్ష్యం): పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్



ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా భారత బలగాలకు పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యలను పవన్ కల్యాణ్ ప్రశంసించారు. పాకిస్తాన్‌పై ప్రధాని మోదీ చర్యలు అభినందనీయమని పవన్ కల్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా ప్రధాని మోదీ చేశారని పవన్ కల్యాణ్ కొనియాడారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, ఉగ్రవాద చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సమయంలో మౌనంగా ఉండడం మంచిదని తెలిపాడు. అలాగే సోషల్ మీడియా ఇన్ఫ్లుయోన్సర్లతో పాటు తప్పుడు పోస్టులు పెట్టే ఆకతాయిలకు వార్నింగ్ ఇచ్చాడు. సైన్యం యుద్ధం చేస్తున్న సమయంలో పౌరులుగా దేశ ప్రజలందరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేసేవారిని ఎదుర్కోవాలని, వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని, సైబర్ క్రైమ్ విభాగాలకు సమాచారం అందించి వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఎవరైనా దేశ వ్యతిరేకంగా, యుద్ధానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని, దేశంపై బయటి నుండి లేదా లోపలి నుండి ఎలాంటి దాడి జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు దేశ భద్రత గురించి అవగాహన లేకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన సూచించారు. దేశ సరిహద్దులను ఎలా కాపాడాలో వారికి తెలియదని, కాబట్టి జాతీయ భద్రత గురించి తెలియకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన అన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయమని పవన్ కళ్యాణ్ అన్నారు.
పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురుచూసిందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసి బుద్ధి చెప్పాయన్నారు. పహల్గాంలో హిందువులా?కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు. దేశం మొత్తం పుట్టెడు దుఃఖంలో ఉంది. మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి.. అండగా నిలవాలి. చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆయన పోరాటం ఆగదు. పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి. భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ అన్నారు.

# తీరప్రాంత రైతులకు ఆదాయ వనరు

## సముద్ర నాచు పెంచేలా ప్రణాళికలు
## అధికారులతో కలెక్టర్ సమీక్ష

అమలాపురం,మే7(సాక్ష్యం): తీర ప్రాంత రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, పర్యావరణ అనుకూలమైన ఉపాధి అవకాశాలను కల్పించేందుకు జిల్లాలో సముద్రపు నాచు సాగును అంటే సి వీడ్ ఫామింగ్ పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టేందుకు కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు



నిపుణులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ప్రాజెక్టును అమలు చేయడానికి ముందడుగులు వేస్తున్నారు.సముద్రపు నాచు సాగు పైలెట్ ప్రాజెక్టుకు సంబంధించి బుధవారం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తమిళనాడు మండపం లోని సిఎస్ఐఆర్, సిఎస్ఎం సిఆర్ఐలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న సముద్రపు నాచు జాతులలో అనుభవమున్న డాక్టర్ సతీష్, జిల్లా మత్స్యశాఖ, అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ ఇతర నిపుణులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సముద్రపు నాచు పెంపకంతో రైతులకు సమాచాలకు పర్యావరణానికి ప్రయోజనం చేకూరుతుందని ఆ దిశగా జిల్లాలో సముద్రపు నాచు పెంపకానికి శ్రీకారం చుడుతూ సముద్ర తీరం వెంబడి అనువైన ప్రాంతాలను ఎంపిక చేయడానికి అధ్యయన పర్యటనలు నిర్వహిస్తున్నట్లు- కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు.ఈ పైలట్ ప్రాజెక్టులో భాగంగా సముద్రపు నాచు సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించడం ముఖ్యమైన అంశమన్నారు.
సముద్రపు జలాలలో సంబంధిత సాగును చేపట్టాలా లేదా తీర ప్రాంతాలలో కత్రిమంగా ఉప్పునీటి చెరువులను ఏర్పాటు- చేసి సాగు చేసే అంశంపై నిపుణుల క్షేత్రస్థాయిలో పర్యటించి అనువైన ప్రదేశాలను గుర్తిస్తారని కలెక్టర్ తెలిపారు.సమావేశం అనంతరం కాట్రేనికోన మండలంలోని కొత్తపాలెం, పల్లం, నీళ్లరేవు, చిరయానం, గచ్చకాయలపొర, ఉప్పలగుప్తం మండలంలోని ఎన్ కొత్తపల్లి, ఎస్ యానాం, వాసాల తిప్ప, మామిడికుదురు మండలంలోని గోగన్నమఠం కరవాక గొల్లపాలెం తూర్పు పాలెం, సఖినేటిపల్లి మండలంలోని చింతల మోరి, కేశవదాసు పాలెం అంతర్వేది, గొంది ఎన్ రామేశ్వరం కొమరగిరిపట్నం ఓడరేవు రెబ్బనపల్లి తదితర గ్రామాలలో సముద్రపు నాచు సాగుకు అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు డాక్టర్ సతీష్ నేతృత్వంలోని నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు మే 7 నుంచి 8 వరకు స్థల పరిశీలన చేపట్టడానికి బయలుదేరారు . మే 8 గురువారం రోజున క్షేత్రస్థాయి పర్యటన పూర్తి చేసుకొని జిల్లా కలెక్టర్కు పూర్తి అధ్యయన నివేదికను సమర్పించనున్నారు. ప్రధానంగా సాగు చేయనున్న సముద్రపు నాచు జాతులు కప్ప ఫైకస్ అల్వారెజీ : దీనిద్వారా కేరాజినన్ అనే పదార్థాన్ని పొందుతారు. ఇది ఆహార పదార్థాలు, ఔషధాలు, సౌందర్య సాధనాలలో స్థిరపడచే పదార్థంగా ఉపయోగిస్తారు.గ్రాసిలేరియా ఎద్యులిస్ : దీని ద్వారా ఆగర్ అనే పదార్థాన్ని తయారుచేస్తారు. ఇది మైక్రో బయాలజీ లాభాలు, ఆహార పరిశ్రమ, ఔషధాల తయారీలో విస్తతంగా ఉపయోగిస్తారు. అంతేకాకుండా రెండు జాతులు కూడా పంటల సాగులలో రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా పంటల వద్ధిని పెంచే సహజ ఉత్పత్తులైన జీవ వద్ధి ఉద్దీపకాలుగా కూడా ఉపయోగిస్తారు. ఆదాయం, పర్యావరణ ప్రయోజనాలుజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సముద్రపు నాచు సాగు తీర ప్రాంత ప్రజలకు స్థిరమైన ఆదాయం కల్పిస్తుందన్నారు.
దీంతోపాటు- కార్బన్ శోషణ చేయడం ద్వారా సముద్ర జీవవైవిధ్యం పెంపు, పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. లబ్ధిదారుల ఎంపిక, నిధుల సమకూర్పుఅనువైన ప్రదేశాలను ఎంపిక చేసిన తర్వాత డిఆర్‌డిఎ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో సముద్ర తీర ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాల మహిళలు, సాంప్రదాయ మత్స్యకారులు, యువకులలో ఔత్సాహికులను గుర్తించి వారికి సముద్రపు నాచు సాగులో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు గ్రీన్ -ల్గ÷కె-మేట్ ఫండ్ మరియు నాబార్డ్ నిధులు సమకూర్చనున్నాయన్నారు. ఈ రెండు సంస్థలు పర్యావరణ అనుకూల గ్రామీణ జీవనోపాధి ప్రోత్సాహక కార్యక్రమాలకు మద్దతు ఇవ్వనున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రత్యేకతసమద్ధమైన సముద్ర జలాలు, అనుకూలమైన తరంగ ప్రవాహాలు, పుష్కలమైన పోషకాలు కలిగిన కోనసీమ తీర ప్రాంతం సముద్రపు నాచు సాగుకు అనుకూలమైనదని, పైలెట్ ప్రాజెక్టు విజయవంతం అయితే ఇతర మండలాల్లోకి విస్తరించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. మెరైన్ రీసెర్చ్ సంస్థలు, ఫిషరీస్ విశ్వవిద్యాలయాల తో కలిసి శాస్త్రీయ మార్గదర్శకాలను పాటిస్తూ ఈ ప్రాజెక్టును అమలు చేసేందుకు కృషి చేస్తున్నా మని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ బ్లూ ఎకానమీ, ఎపి ప్రభుత్వ సుస్థిరమైన గ్రామీణ అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉండేవిధంగా రూపుదిద్దుతామని కలెక్టర్ పేర్కొన్నారు. అమలాపురం కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో సిఎస్ఐఆర్ మండపం శాస్త్రవేత్త డాక్టర్ ఎల్.సతీష్, అమలాపురం ఆర్‌డిఓ కె.మాధవి, జిల్లా ఫిషరీస్ అధికారి పివి.శ్రీనివాసరావు, డిఆర్‌డిఎ పీడీ నాగేశ్వరరావు, కాకినాడ మత్స్యశాఖ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి ఎంవి.ప్రసాద్ రావు, నాబార్డ్ జిల్లా మేనే జర్ స్వామి నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు, గ్రీన్ -ల్గ÷కె-మేట్ ఫండ్ ప్రతినిధి శ్రీహర్ష, శాస్త్రవేత్తలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి

**గ్రామ స్థాయిలో బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి**
**పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు జగన్ ఆదేశం**

అమరావతి,మే7(సాక్ష్యం): మీరంతా సమర్థులని భావించి ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందని, పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు పార్టీ అధినేత వైఎస్ జగన్ సూచించారు. జిల్లాస్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు- నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారని.. రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు- పరిశీలకులు పనిచేస్తారన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు-లో ఉండేలా చూసుకోవాలని వైఎస్ జగన్ ఆదేశించారు. ఈరోజు వైసీపీ పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులతో వైఎస్ జగన్ భేటీ- అయ్యారు. మీరంతా సమర్థులని భావించి మీకు ఈబాధ్యతలు అప్పగించడం జరిగింది. పార్టీ నిర్మాణంపై మీరు దృష్టిపెట్టాలి. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టిపెట్టాలి. రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు- నియోజకవర్గాల పరిశీలకులు సహాయకా



రులుగా ఉంటారు. రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు- పరిశీలకులు పనిచేస్తారు. నియోజక వర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు-లో ఉండేలా చూడగలగాలి. మీరు పరిశీలకుడిగా ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఎంత మందిని ఎమ్మెల్యేలుగా గెలిపిస్తారనేది మీకు పరీక్ష. మీమీ పనితీరు ఆధారంగా మీకు మంచి మంచి పదవులు వస్తాయి. వచ్చే ఏడాది ప్లీనరీని నిర్వహిద్దాం, బ్రహ్మాండంగా ప్లీనరీని నిర్వహిద్దాం. బూత్ కమిటీ-లు పూర్తయ్యేసరికి పార్టీ నిర్మాణంలో దాదాపుగా 18 లక్షలమంది ఉంటారు' అని వైఎస్ జగన్ చెప్పారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు, కనీస మద్దతు ధర అందడం లేదు. వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామ సచివాలయంలో కనీస మద్దతు ధరలతో జాబితాను పెట్టేవాళ్లం. ఎంఎస్‌పీ కన్నా తక్కువ ధర వస్తే అప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకునేది. పొగాకు విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేది. ప్రైవేటు- కంపెనీలతో పోటీపడి వేలంలో పాల్గొన్నాం.. రైతులను ఆదుకున్నాం. తెలంగాణతో సమాన స్థాయిలో ధర వచ్చేలా చూశాం. ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులను ముందుగా ఆదుకునే వాళ్లం. ధాన్యానానికి ఎంఎస్‌పీ ఇవ్వడమే కాదు, ఎంఎస్‌పీకి అదనంగా జీఎల్టీ కూడా ఇచ్చాం. వ్యవసాయరంగంపై ఇంత ఫోకస్ పెట్టిన ప్రభుత్వం మనదైతే, ఏ ఫోకస్ పెట్టని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. పంటలకు నష్టం వస్తే సీజన్ మగిసేలోగా వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. మళ్లీ సీజన్‌లోగా పరిహారం ఇచ్చేవాళ్లం. క్రమం తప్పకుండా ఐదేళ్ల పాటు- మనం రైతులకు పెట్టుబడి సహాయం అందించేవాళ్లమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు.

# పాక్ ఉగ్రస్థావరాల విధ్వంసం

**ఆపరేషన్ సిందూర్ గర్వకారణం**
**హోంమంత్రి అనిత హర్షం**

విశాఖపట్నం,మే7(సాక్ష్యం): భారత సైన్యం పాకిస్తాన్ భూభాగంలోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంపై హోంమంత్రి వంగలపూడి అనిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం విశాఖ లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ భారత దేశ గౌరవాన్ని, సార్వభౌమత్వాన్ని ప్రపంచ పటముపై మరోసారి నిలిపిందని కొనియాడారు. పహల్గామ్ దాడికి భారతదేశం సాహసోపేతంగా తగిన ప్రతీకారం తీర్చుకుందన్నారు. ఉగ్రవాదానికి శాశ్వతంగా ముగింపు వచ్చే వరకు భారతదేశం తన ఆపరేషన్‌లను కొనసాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు. పాకిస్తాన్ ఇకనైనా చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలన్నారు. ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం నిలిపివేయాలని, దేశ రక్షణలో ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చూపుతున్న కట్టు-దిట్టమైన విధానం అభినందనీయమని వంగలపూడి అనిత అన్నారు. కాగా ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నర్సీపట్నంలో



ఆనందోత్సవాలు జరుపుకున్నారు. మహాత్మగాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాలతో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. భారత సైన్యానికి జాతీయ జెండాలతో ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఏ సమయంలోనైనా యుద్ధం వచ్చే అవకాశం ఉందన్నారు. శాంతియుత దేశమైన భారతదేశంలో దుశ్చర్యలకు పాల్పడుతున్న వారికి సరైన గుణపాఠం చెప్పాలన్నారు. భారత సైన్యానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. పహల్గామ్‌లో మతం ఆధారంగా 26 మంది పౌరులను చంపడానికి ఉగ్రవాదులు చేసిన దాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పీవోకేలోని 9 ఉగ్రవాద శిబిరాలపై వారి పౌరులకు హాని కలిగించకుండా ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతంగా పూర్తి చేసినందుకు భారత సైన్యాన్ని అభినందిస్తున్నామని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ ఏపీ బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంక దినకర్ అన్నారు. శాంతి కోసం ఉగ్రవాదులను నిర్మూలించడానికి మన సైన్యం ప్రయత్నాలకు నైతికంగా మద్దతు ఇవ్వడానికి మనం అందరం ముందుండాలని పిలుపిచ్చారు. భారతమాతా కీ జై ... జై హింద్... అంటూ ఆయన ట్వీట్ చేశారు.

## ఆపరేషన్ సింధూర్ పై లోకేశ్ హర్షం

**ఎక్స్‌లో వీడియో షేర్ చేసిన మంత్రి**

అమరావతి,మే7(సాక్ష్యం): పాక్‌లో ఉగ్రవాదుల భరతం పట్టేలా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. మన నేలపై మొలిచిన మొక్క కూడా పీకలేరు! వంద పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే మిసైల్ పేరు మోదీ అని పేర్కొంటూ ఓ ప్రత్యేక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పునఃప్రారంభోత్సవ వేడుకలకు విచ్చేసిన సందర్భంలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని పాయింట్లు-, పాక్ ఉగ్రవాద స్థావరాలపై సైన్యం జరిపిన దాడుల దృశ్యాలు, ప్రధాని మోదీ ప్రసంగంలోని కొన్ని మాటలతో కలిపి 54 సెకన్ల నిడివి కలిగిన వీడియోను ఆయన పంచుకున్నారు. అంతకుముందు ఈ అంశంపై ట్వీట్ చేసిన లోకేశ్ 'భారతదేశ సార్వభౌమత్వాన్ని పరీక్షించేందుకు ధైర్యం చేసేవారికి ఇదో గట్టి సందేశం. ప్రధాని నరేంద్ర మోదీ దృఢమైన నాయకత్వంలో భారత్ అచంచలమైన దృఢ సంకల్పంతో కచ్చితంగా ప్రతిదాడి చేస్తుంది. ప్రధాని మోదీకి హృదయపూర్వక అభినందనలు. ఆయన ధైర్యం, దేశ భద్రత పట్ల అంకితభావం.. పాక్‌ను భయభ్రాంతులకు గురిచేశాయి. భారతీయులందరూ గర్వపడేలా చేశాయి. భారత్ ఐక్యంగా ఉంది. ఈ భూమిపై ఏ శక్తీ మన స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేదని పేర్కొన్నారు.

## వంశీ రిమాండ్ మరోమారు పొడగింపు

**21 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు**

విజయవాడ,మే7(సాక్ష్యం): మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. వంశీ రిమాండ్‌ను మరోసారి పొడిగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. పలు కేసుల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ.. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో ఉన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ రిమాండ్ నేటితో ముగిసింది. దీంతో ఈరోజు ఆయనను పోలీసులు జిల్లా జైలు నుంచి తీసుకుని సీఐడీ కోర్టులో హాజరుపరిచారు. వంశీకి ఈనెల 21 వరకు రిమాండ్ పొడిగించింది కోర్టు. ఆ వెంటనే ఆయనను తిరిగి జిల్లా జైలుకు తరలించారు. మంగళవారం సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో రిమాండ్ ముగియడంతో వంశీని విజయవాడ కోర్టులో హాజరుపర్చగా.. ఈనెల 13 వరకు రిమాండ్‌ను పొడిగించింది న్యాయస్థానం. ఈ కేసులో వంశీతో పాటు- వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. నిన్న వీరందరి రిమాండ్ ముగియడంతో కోర్టులో హాజరుపర్చగా.. రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో పరారీలో ఉన్న పలువురిని పట్టు-కునేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. కాగా.. వంశీని కుటు-ంబసభ్యులతో గంట పాటు మాట్లాడేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ కుంభకోణం

**ధాత్రి మధుకు 21వరకు కోర్టు రిమాండ్**

విజయవాడ,మే7(సాక్ష్యం): వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం కుంభకోణం కేసులో 'క్యామ్‌సైన్' డైరెక్టర్ పమిడికాల్వ మధుసూదన్ అలియాస్ ధాత్రి మధుకు విజయవాడ కోర్టు మే 21వరకు రిమాండ్ విధించింది. మంగళవారం ఆయన్ను హైదరాబాద్‌లో అరెస్టు చేసిన పోలీసులు.. విజయవాడకు తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం నేడు కోర్టులో హాజరు పరిచారు. దీంతో మధుకు న్యాయస్థానం 14 రోజుల పాటు- రిమాండ్ విధించడంతో అతడిని పోలీసులు విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ సమాధాన పత్రాల మూల్యాంకనంలో కుంభకోణం కేసులో ఏ2గా ఉన్న క్యామ్‌సైన్ మీడియా ప్రైవేట్ లిమి-టె-డ్‌కు మధుసూదన్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఏపీపీఎస్సీ అప్పటి కార్యదర్శి, సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు మూల్యాంకనంలో భారీ అక్రమాలకు క్యామ్‌సైన్ తెరలేపిందని, హాయ్‌ల్యాండ్ వేదికగా మాన్యువల్ మూల్యాంకనమే చేపట్టలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. కానీ మూల్యాంకనం చేసినట్లు-గా నమ్మించేందుకు అర్హత లేని వ్యక్తులు, అనామకులు, గృహిణులను తాత్కాలికంగా నియమించుకుని నాటకం నడిపించింది. వారిని పోలీసులు విచారించగా తాము జవాబు పత్రాలను కనీసం తెరిచి చూడలేదని, క్యామ్‌సైన్ యాజమాన్యం చెప్పిన మార్కులు మాత్రమే వాటిపై నమోదు చేశామని వెల్లడించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్-10 పంచవటి కాలనీలోని క్యామ్‌సైన్ మీడియా కార్యాలయంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు అధికారులు.. మధుసూదన్‌ను సుదీర్ఘంగా విచారించారు. ఈ కుంభకోణంలో ఆయన ప్రమేయంపై కీలక సమాచారం రాబట్టారు. విచారణ ముగిసిన అనంతరం మంగళవారం రాత్రి అతడిని అరెస్టు చేశారు.

## శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

**మరోమారు విచారణకు ఆదేశాలు**

న్యూఢిల్లీ,మే7(సాక్ష్యం): ఓఎంసీ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. హైకోర్టు తీర్పును సర్వోన్నత న్యాయస్థానం పూర్తిగా పక్కన పెట్టింది. 3 నెలల్లో మరోసారి విచారణ జరపాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా మరోసారి విచారణ చేపట్టాలని స్పష్టం చేసింది. 2022లో హైకోర్టు శ్రీలక్ష్మిని ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేసిన విషయం తెలిసిందే. ఆ డిశ్చార్జ్ పిటిషన్‌పై హైకోర్టు నిర్ణయాన్ని తాజాగా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నిందితులకు మంగళవారం హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ప్రధాన నిందితులైన గాలి జనార్దనరెడ్డితో పాటు- బి.వి.శ్రీనివాసరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. నిందితులు జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని పేర్కొన్నారు. ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్‌కు రూ.2 లక్షల జరిమానా విధించారు. వేర్వేరు సెక్షన్ల కింద వేర్వేరుగా ఏడేళ్లు శిక్షలు పడినప్పటికీ ఏకకాలంలో అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. ఇప్పటికే జైలులో అనుభవించిన శిక్షను మినహాయింపునిచ్చారు.

## కెనాల్‌లో మునిగి వృద్ధురాలితో సహా ఇద్దరు పిల్లల మృతి

అనంతపురం,మే7(సాక్ష్యం): కల్లూరు గ్రామం విషాదం చోటు- చేసుకుంది. కెనాల్‌లో ఈతకు దిగి ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కాగా ఒకరు వృద్ధురాలు.. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు, ప్రశాంతి దంపతులకు లిడియా(12), జాషువా(9) ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరు తాడిపత్రిలో నివాసం ఉంటున్నారు. పాఠశాలకు సెలవులు రావడంతో కల్లూరులో నివాసం ఉంటున్న నాయనమ్మ నాగలక్ష్మమ్మ వద్దకు వచ్చారు. ఈ క్రమంలో నాగలక్ష్మమ్మతో కలిసి పిల్లలిద్దరు బుధవారం బట్టలు ఉతకడానికి కెనాల్ వద్దకు వెళ్లారు. అక్కడ పిల్లలు కెనాల్‌లో ఈతకు దిగారు. కెనాల్‌లో లోతు ఎక్కువగా ఉండటంతో పిల్లలు మునిగి పోతుండగా వారిని కాపాడటానికి నాగలక్ష్మమ్మ దిగింది. దీంతో ముగ్గురు మునిగి మృతి చెందారు. కెనాల్‌లో మతదేహాలను చూసిన స్థానికులు బయటకు తీసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ రామాంజనేయరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిమిత్తం మృత దేహాలను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముగ్గురు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలి




ఏటూర్ నాగారం మే 07(సాక్ష్యం న్యూస్) బిజెపి కోట్టాలని తిప్పి కొట్టాలని ఏటూరు నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకన్న అన్నారు. ఏఐసీసీ, మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు జై బాపు, జై భీమ్, జై సాంవిధాన్ రాజ్యాంగం పరిరక్షణ యాత్ర ప్రచారాన్ని చేపట్టి గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగుపెల్లి, శివపూర్, చిన్నబోయినపెల్లి,షాపెల్లి గ్రామాలలో వందలాది బైక్ లతో ర్యాలీ నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జై బాపు, జైభీమ్, జై సాంవిధాన్ కార్యక్రమ మండల ఇంచార్జి పూజారి సురేంద్ర బాబు ముఖ్య అతిధులుగా విచ్చేసినారు. బీజేపీ కుట్రలను తరిమికొడదాం, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,మండల ఇంచార్జి సురేంద్ర బాబు మండల అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ పిలుపునిచ్చారని అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉందన్నారు జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు కార్యకర్తల పోరాట ఫలితంగా నే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చినా ఏడాది కాలములో 53 వేల ఉద్యోగాలు ఇచ్చామని బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

– శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

– ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు

– కోదాడ రామాలయంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, రూరల్ సీఐ రజిత రెడ్డి ప్రత్యేక పూజలు





కోదాడ మే 7 (సాక్ష్యం) శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సిఐ రజిత రెడ్డి లు అన్నారు. బుధ వారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం సందర్భంగా కోదండ రామస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథిలుగా హాజరై పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణ కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య మమతానురాగాలు, పరోపకారం భావాలు పెరుగుతాయి అన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని తిరొక్క పూలతో పుష్పాలంకరణ చేసి అందంగా అలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. కాగా ఆలయానికి వచ్చిన భక్తులకు నాగు బండి. వీరయ్య, భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యర్ర. వెంకటనారాయణ జ్ఞాపకార్థం వేలాది మంది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని రూరల్ సీఐ రజిత రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా, జ్యోతి, యర్ర భారతమ్మ, యర్ర. శ్రీనివాసరావు,జ్యోతి, చంద్రశేఖర్,అనూష,యర్ర వశిష్ట, గాయత్రి, విదిగ్న చారుహాసిని, పైడిమర్రి సత్తిబాబు, పైడిమర్రి. వెంకటనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు గరిడేపల్లి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరెల పంపిణీ, అన్నదానం




కోదాడ మే 7 ( సాక్ష్యం) కోదాడ వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో ఈరోజు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి సందర్భంగా మొదట అమ్మవారిని దర్శించుకొని పూజ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది . తరువాత దాతల సహకారంతో శ్రీ కోదండ రామాలయం గుడి ఆవరణ లో బీద మహిళలకు చీరలు పంచడం జరిగింది . తదుపరి ఓరుగంటి రంగారావు గోశాలలో గోవులకు గ్రాసం ఏర్పాటు చేయడం జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక రంగా థియేటర్ లో 200 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఇట్టి కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షుడు సేకు శ్రీనివాసరావు,సెక్రటరీ పత్తి నరేందర్,కోశాధికారి వెంపటి ప్రసాద్ పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ
## రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

– జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 7 (సాక్ష్యం న్యూస్) ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు, జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మచారి, సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, కేంద్రాల నిర్వహణ, రవాణా తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ ప్రాథమిక సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర శాఖల ద్వారా నిర్వహించబడే ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో ప్రభుత్వ నాంస్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలు రైతుల ఖాతా వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్యం అన్ని కేంద్రాలలో టార్పాలిన్స్ , అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు, డిమాండ్ కు అనుకూలంగా లారీలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బంది, కాంట్రాక్టర్స్ లపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు,అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో కేంద్రాల నిర్వహణ చేయాలని ఆదేశించారు, ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డివిహెచ్ఓ మరియన్న , తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

– భూపాలపల్లి జెన్ కోఏఏఓ అశోక్



ఖానాపురం మే7(సాక్ష్యం న్యూస్ ) : క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని భూపాలపల్లి జెన్ కో అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ ఎల్ .అశోక్ అన్నారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మారావుపేట హైస్కూల్ లో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత వేసవి జిమ్నాస్టిక్ శిక్షణ శిబిరాన్ని ఆయన బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ శిక్షణలో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను అశోక్ అభినందించారు. ఈ శిక్షణా కాలంలో జిమ్నాస్టిక్ లో ప్రతిభ కనబరిచిన 12 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేస్తానన్నారు. ఈ శిక్షణలో జిమ్నాస్టిక్ లో భాగంగా ఫ్లోర్ ఎక్సర్ సైజ్, ప్యారాలాల్ బార్, అరిజెంటల బార్, రోమన్ రింగ్స్, పామల్ హార్స్ వంటి వాటిపై విద్యార్థులకు శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం జిమ్నాస్టిక్ కోచ్ ఏ శ్రీనివాసులు, అసిస్టెంట్ కోచ్ నవీన్ లతోపాటు విద్యార్థులు, క్రీడాకారులు పాల్గోన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి జయంతోత్సవము పూజా కార్యక్రమం



సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లా సదాశివాపేట్ పట్టణం లో నిర్వహించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతోత్సవము పూజ కార్యక్రమం లో పాలుగోన్నా మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారితో కలిసి పాలుగోన్నా గౌ శ్రీ రాజేశ్వర్ రావు దేశ్ పాండే ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ మోర్చా నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాలుగోన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినవి అక్షర సత్యాలు

– మెదక్ బ్లాక్ కాంగ్రెస్ హాఫిజ్ అధ్యక్షులు హాఫీజ్ మొల్సబ్

సాక్ష్యం( మెదక్ ప్రతినిదిమే7) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ అక్షర సత్యాలు అని హాఫిజ్ మొల్సాబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్ విలేకరుల సమావేశం లొ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చెప్పినవి అక్షర సత్యాలు అని అన్నారు, రాష్ట్ర ఆదాయం 18500కోట్లు, అప్పుకు 7500కోట్లు, జీతలకు 5500కోట్లు, ఇక మిగిలేవి 5500కోట్లు దీనిలో పెన్షన్ లు వృద్యాప్య పెన్షన్ లు రైతు రుణ మాఫీ, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి, ఫీజు రియింబస్మెంట్, ఆరోగ్య శ్రీ, ఇంకా ఇతర ఖర్చులు, అనుకోకుండా వచ్చే ఆపదల నుండి ఆదుకోవడానికి డబ్బులు కావాలి, ప్రభుత్వం అన్ని సంపూర్ణంగా అన్ని ఇస్తూ నడపాలంటే 2200కోట్లు కావాలి, ఇది ఉన్న మాట సీఎం గారు చెప్పారు అని హాఫిజ్ మొల్సాబ్ అన్నారు, గత ప్రభుత్వం లొ కెసిఆర్ గారు ఇవేం ప్రజలకు వివరించ కుండా, అన్ని అమ్ముకుంటు ప్రభుత్వం ను నడిపారని విమర్శించారు, 2014మిగులు బడ్జెట్ ని అప్ప చెపితే 8.5లక్ష ల కోట్లు అప్పు చేసి ఫామ్ హౌస్ లొ రెస్ట్ తీసుకుంటున్నారుఅని దుదయ్య బట్టరు, ఇవి అన్ని సీఎం వివరిస్తూ ఉంటే తెరాస వారికి గుమ్మడి కాయ దొంగ అంటే భుజాలు ఎగేసు కుంటున్నారని అన్నారు,

## మల్లూరు బ్రహ్మోత్సవాలకు నేటి నుండి రవాణా సౌకర్యం ఏర్పాటు



ఏటూరు నాగారం మే 7 (సాక్ష్యం న్యూస్) ములుగు జిల్లాలోనీ మంగపేట మండలంలోని మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో నేటి గురువారం నుండి 10 వరకు జరుగుచున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రజల రవాణా సౌకర్యార్థం ఏటూరు నాగారం నుండి మల్లూరు దేవస్థానంనకు ప్రతి 40 నిమిషాలకు ఒక బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందినీ డిపో మేనేజర్. వరంగల్ 2వి జ్యోత్స్న ఒక్క ప్రకటనలో తెలిపారు. స్వామి వారి కళ్యాణం జరిగే రోజు 12 న నాగవెల్లి కార్యక్రమం జరిగే రోజు 16న న బస్సుల సంఖ్యను పెంచి ప్రతి 20 నిమిషములకు ఒక బస్సు ను ఉదయం 7 గంటల నుండి నడపబడును. అన్నారు. కావున భక్తులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఐదుగురు 'మావో'లు లొంగుబాటు




ములుగు ప్రతినిధి మే 07 (సాక్ష్యం న్యూస్) మావోయిస్టు పార్టీకి చెందిన ఐదుగురు దళ సభ్యులు ములుగు ఎస్పీ శబరిశ్ ఎదుట లోంగిపోయారు. మాడవి భీమ, మాడవి కోస, మాడవి భీమ, వంజం ఊర, వంజం హుంగి అనే కోమటిపల్లి ఆర్పీసీకి చెందిన దళ సభ్యులు లొంగిపోయారు. జిల్లాలో పోలీసులు నిర్వహిస్తున్న 'పోరు కన్నా ఊరు మిన్న.. మన ఊరికి తిరిగి రండి' అనే కార్యక్రమం ద్వారా ప్రశాంత జీవితం గడపాలని లొంగిపోయారన్నారని ఎస్పీ శబరీశ్ తెలిపారు. వారిపై ఉన్న రివార్డు అందజేశామన్నారు.

### అక్రమ పశు రవాణాకు
## చెక్ పెడుతున్న పోలీసులు




తాడ్వాయి మే 07 (సాక్ష్యం న్యూస్) ఏటూరునాగారం మీదుగా రవాణా చేస్తే పట్టుకుంటున్నారని రూట్ మార్చి కన్నాయిగూడెం మీదుగా దేవాదూల పైప్ లైన్ రూట్ నుండి భూపాలపల్లి చేరుకుని హైదరాబాద్ వెళుతున్న పశు రవాణా దారులకు పోలీసులు నిత్యం తనిఖీలు చేపడుతూ ముచ్చెమటలు పుట్టిస్తున్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మీదగా అక్రమంగా పశువులను తరలిస్తున్న 2 ట్రాలీ టాటా ఏసీ వాహనాలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. అక్రమంగా పశువులను తరలిస్తే ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### భారత సైన్యాన్ని చూసి
## గర్వపడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో భారత సైన్యాన్ని చూసి గర్వపడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ భారతదేశంలో ఉగ్రవాదానికి స్థానం లేదని సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలు లక్ష్యంగా చేసుకొని జరిగిన ఆపరేషన్ సింధూర్ ను ప్రశంసించారు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని పేర్కొన్నారు ప్రతి ఒక్కరు భారత సైన్యానికి అండగా ఉండాలన్నారు.

## ఖేడ్ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో స్టేట్
# రెండవ ర్యాంక్ వచ్చిన ఆడపిల్లకి బహుమతి ఇచ్చిన కమిటీ సభ్యులు







**నారాయణఖేడ్ నియోజకవర్గం మే 07( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నారాయణఖేడ్ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ రెండవ రాక వచ్చిన ఆడ పరుచుకి కమిటీ తరఫున బహుమతిగా లాప్టాప్ ఇవ్వడం జరిగింది మరియు నారాయణఖేడ్ నియోజకవర్గం పగడపల్లి గ్రామానికి చెందిన ఆడపడుచు వివాహానికి 25వేల రూపాయలు మరియు వివాహానికి అవసరపడ్డ వంట చేయడానికి అవసరం ఉన్న కిరాణా సామాన్లు ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా ముఖ్యఅతిథిగా శ్రీ కరణి శ్రీనివాస్ టీ పి సి సి మెంబర్ హాజరవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఈ కమిటీ చాలా ఉపయోగపడుతుంది కావున అవసరం వచ్చినపుడు ఎప్పుడైనా సరే అండగా ఉంటానని మాట ఇవ్వడం జరిగింది. ఖేడ్ ముస్లిం కమిటీ ఇప్పటికీ కూడా అందరికీ తోడుగా ఉంటామని కమిటీ సభ్యులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ప్రెసిడెంట్ వసీం కతీబ్ వైస్ ప్రెసిడెంట్ ఫిరోజ్, మహమ్మద్ ముజీబ్, షారుఖాన్, ముక్రమ్ ఖాన్, అక్బర్ ఖాన్, షరీఫ్ పటేల్, ఇలియాజ్ క్కురేషి, నిజాం క్కురేషి, బాబా ఖాన్ కమిటీ సభ్యులు తదితరులు ఖేడ్ ముస్లిం సభ్యులు పాల్గొన్నారు...

# రైతులకు అండగా మేము ఉన్నాము

– ప్రతి చివరి గింజ కూడా కొనుగోలు చేస్తాము

– జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ పట్టణంలోని మార్కెట్ యార్డ్ నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి గానుగు పహాడ్, అడివికేశ్వపూర్, ఎర్రకుంట తండా గ్రామలలో అధికారులతో కలిసి రైతుల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ను పరిశీలించి అనంతరం తడిసిన ధాన్యాన్ని త్వరగా లిఫ్ట్ చేయాలని బుధవారం రోజున సంబంధిత అధికారులకు ఆదేశించిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్అదేవిధంగా ఏ గ్రామంలో అయినా రైతులకు అండగా నిలిచి వారికి ఎక్కడా ఇబ్బంది కలగకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల సిబ్బందికి ఆదేశాలుఇచ్చారు ,అదేవిధగా వర్షం కి తడిసిన ధాన్యాన్ని వెంటనే లిఫ్ట్ చేసి మిగిలి పోయిన ధాన్యాన్ని కూడా తొందరగా కొనుగోలు చేసి రైతులకు అండగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోవారి వెంట జనగామ ఆర్డీఓ గోపీరామ్ గారు,ఎం.ఆర్.ఓ హుస్సేన్ గార్లు పాల్గొన్ని రైతులకు పలు సూచనలు ఇచ్చరు. ఈ కార్యక్రమంలో ఐకేపీ నిర్వాహుకులు, పీఏసీఎస్ అధికారులు, ఏఎంసీ డైరెక్టర్ బన్సీ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ తుపాకుల రాములు, భిక్షపతి, సోముల, నిఖిల్, శ్రీనివాస్, బలరాం, రాజు మరియు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భవాని మాత సేవాలాల్ మహారాజ్ మందిరం భూమి పూజలో
## వేడుకల్లో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, పూజశ్రీ సంగ్రామ్ మహారాజ్



**నారాయణఖేడ్ మే 07( సాక్ష్యం న్యూస్ )** నారాయణాఖేడ్ నియోజకవర్గం కల్హర్ మండలం కిష్టపూర్ తండా పెద్దలు ఆహ్వానం మెరకు భవాని మాత సేవలాల్ మహారాజ్ మందిర భూమి పూజలో పాల్గోని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించినారు వారి తండా పెద్దలు వారికి శాలువా పూలమాల తో సన్మానం పొందిన డిసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి. పూజశ్రీ సంగ్రామ్ మహారాజ్ పాల్గొని నూతన మందిరం భూమి పూజ చేసిన తండా వాసులకు వారికీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వారితో విర్ శెట్టి మాజీ పి ఏ సి ఎస్ చేర్మెన్. మలదోడి తుకారాం మండలం కాంగ్రెస్ నాయకులు. బాలరాజ్. నాగరాజ్.మారుతీ నాయక్. కిషన్ నాయక్. జైపాల్ నాయక్ .బీ రాజు.సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# టెన్త్, ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నగదు బహుమతులు

**అమరావతి,మే7(సాక్ష్యం):** ఏపీలో ఇటీవల విడుదలైన పది, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నగదు బహుమతులు అంంచి ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిన మేరకు వారికి ప్రోత్సాహకాలను అంంచిం. సాంఘిక సంక్షేమ గురుకులాలు, వసతిగృహాలు, గిరిజన సంక్షేమ గురుకులాలు, గిరిజన సంక్షేమ వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలల నుంచి ఆయా విభాగాల వారీగా రాష్ట్రస్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.20 వేలు, రెండో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.15 వేలు, మూడో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10 వేల చొప్పున ఇచ్చారు. విజయవాడలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సంబంధిత శాఖల మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, గుమ్మిడి సంధ్యారాణి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సాంఘిక, గిరిజన సంక్షేమ పాఠశాల్న కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిద్దుతామని తెలిపారు. ప్రతిభ ఎవరి సొంతమూ కాదన్న ఆయన.. కష్టపడితే ఎవరైనా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో –టెన్త్ ఇంటర్ పరీక్షల్లో అత్యక మార్కులు సాధించిన విద్యార్థులకు గిరిజనశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో కలిసి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ప్రభుత్వం సిలబస్ తగ్గించి గుణాత్మక విద్యను అంంచాలని సంకల్పించిందని డోలా అన్నారు. సాంఘిక సంక్షేమ పాఠశాలల్ని మరమ్మతులు చేసేందుకు, ఆధునీకరించేందుకు సీఎం చంద్రబాబు రూ.143 కోట్లు– మంజూరు చేశారని తెలిపారు. ఐఐటీ–, నీట్ వంటి పోటీ– పరీక్షలకు శిక్షణ ఇచ్చే ఎక్స్‌లెన్సీ కేంద్రాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి 10కి పెంచుతామని తెలిపారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో శత శాతం వచ్చేందుకు అధికారులు కృషి చేయాలని.. అక్టోబరు నుంచి కాకుండా జులై, ఆగస్టు నుంచే ట్యూటర్లను పెడతామని చెప్పారు. విద్యార్థులకు త్వరలో కాస్మోటిక్స్ కిట్స్ ఇవ్వబోతున్నామని, వంట సిబ్బందికి త్వరలో శిక్షణ ఇవ్వబోతున్నామని చెప్పారు. నూతన విద్యా సంవత్సరం నుంచి హాస్టళ్లకు, పాఠశాలలకు ప్రభుత్వం నాణ్యమైన బియ్యం ఇవ్వబోతోందన్నారు. అనంతరం మహిళా, శిశుసంక్షేమ, గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ.. సాంఘిక, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మారుమూల ప్రాంతాల్లో గురుకులాలను ఎన్టీఆర్ ప్రవేశపెడితే.. వాటిని చంద్రబాబు పూర్తిగా ఆధునీకరించారన్నారు.

## గౌతమ్ నగర్ డివిజన్లో అన్ని
# కాలనీలకు మౌలిక వసతులు కల్పిస్తాం: కార్పొరేటర్





**మల్కాజిగిరి మే 7 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని న్యూ వెంకటేశ్వర నగర్ లో 10 లక్షల రూపాయలతో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రణాళికబద్ధంగా నెరవేర్చుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నారక్కపేట గ్రామంలో బడిబాట కార్యక్రమం




**నర్సంపేట మే7 (సాక్ష్యం న్యూస్ ) :** నర్సంపేట నియోజకవర్గంలోని నారక్కపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని వాడ వాడ తిరుగుతూ బడిఈడు పిల్లలను బడిలో చేర్పించి బంగారు భవిష్యత్ ను అందించాలను పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు సదానందం గౌడ్ మాట్లాడుతూ ప్రయివేటు కార్పోరేట్ విద్యాసంస్థలో లక్షల్లో ఫీజుల మోత తప్పా విద్యాబుద్ధులు అంతంతా మాత్రమేనన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. నారక్కపేట పాఠశాలలో ఈవిద్యా సంవత్సరం నుండి కంప్యూటర్ విద్య కూడా నేర్పుతున్నారని తెలిపారు. ఎల్ కెజీ యూకేజీ కూడా నడుపుతున్నామన్నారు. రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. పౌష్టికాహారం అందులో వారానికి మూడు రోజులు కోడిగుడ్లు ఇస్తున్నామని తెలిపారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ అందించడం జరుగుతుందన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈసందర్భంగా గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సదానందం గౌడ్ ఉపాధ్యాయులు సౌందర్య వేణుగోపాల చారి కుమారస్వామి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో ఘనంగా బ్రహ్మంగారి ఆరాధన



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 7 (సాక్ష్యం న్యూస్)** శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం మరిపెడలో ఘనంగా జరిగింది. వేద పండితులు నందిగామ జనార్దన చార్యులు ఆద్వర్యంలో గణపతి పూజ, పుణ్య హవచనం, బ్రహ్మం గారి ఆరాధన మహోత్సవం చేశారు. కలియుగంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కాల జ్ఞానం ప్రసిద్ధి చెందింది అన్నారు. కార్యక్రమంలో దాసరోజు రమేష్ చారి, అనుమూల సుధాకర్ చారి, అనుమూల శ్రీనివాస్ చారి, యాదల పురం వెంకటేస్వర చారి, కురవి మధు, బాలకృష్ణ చారి,వేణు, సింహాద్రి రామానుజ చారి, పుల్లయ్య, నాగేంద్ర చారి, ముది రెడ్డి లక్ష్మ రెడ్డి, వెర్మరెడ్డి వెంకట రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# ఆపరేషన్ సిందూర్
## తాజా పరిణామాల నేపథ్యంలో సిఎం సమీక్ష

**అమరావతి,మే7(సాక్ష్యం):** ఆపరేషన్ సిందూర్ అనంతర పరిణామాలు, సివిల్ డిఫెన్స్ కార్యాచరణపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజధాని అమరావతిలో సమీక్ష నిర్వహించారు. నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ అధికారులతో బాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ సమావేశంలో పాల్గొన్నారు. నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ అధికారులతో బాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ సమావేశంలో పాల్గొన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్, వైద్య ఆరోగ్య, పర్యాటక, దేవదాయ, రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులు కూడా సమావేశానికి హాజరయ్యారు. ఇక, ఆన్ లైన్ విధానంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రైల్వే, ఇండియన్ ఆర్మీ, నావీ, ఎయిర్ పోర్స్, సిఐఎస్ఎఫ్ అధికారులు రివ్యూకు హాజరయ్యారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, సన్నద్ధతపై చర్చించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణ, పరిస్థితులపై ప్రజలకు అవగాహణ కల్పించడం పై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఊహించని ఘటనలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలను అప్రమత్తం చేయడం వంటి అంశాలపై ఈ సమావేశంలో సమీక్ష జరిపారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో
# జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా అధికారులు కృషి చేయాలి

– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్






**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధిమే.7 (సాక్ష్యం న్యూస్)** జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్ర బాగాన ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్ ప్రోగ్రాం అధికారులతో జరిపిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ రానున్న రోజులలో ఎండల తీవ్రత 44 డిగ్రీల పైకి చేరే అవకాశాలు ఉన్నట్లు మహబూబాబాద్ జిల్లాలోని ప్రజలకు హీట్ వేవ్ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, ఓ ఆర్ ఎస్ మరియు జింక్ కార్నర్లను ఏర్పాటు చేయాలని, జాతీయ ఉపాధి హామీ పథకం కింద పని చేసే కార్మికుల పట్ల శ్రద్ధ వహించి ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. రానున్న వర్షా కాలానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై కీటక జనిత వ్యాధులను నివారించడానికి ముందస్తుగానే యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని తదనుగుణముగా నియంత్రణ చర్యలను చేపట్టాలని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రతి మండలంలో, జిల్లాలో రాపిడ్ యాక్షన్ టీమ్ లను ఏర్పాటు చేయాలని ప్రోగ్రాం అధికారులను ఆదేశించారు. జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో విధిగా తెమడ పరీక్షలు నిర్వహించి, ఒకవేళ పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స ను అందించాలని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో సాదారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి సాదారణ ప్రసవం వల్ల కలిగే లాభాల పైన అవగాహన కలిగి%శీ%చాలని అన్నారు. అనంతరం ఫార్మసీ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్, డాటా ఎంట్రీ ఆపరేటర్ ల తో నిర్వహించిన సమావేశములో ఆయన మాట్లాడుతూ డాక్టర్లు చికిత్స మాత్రమే రాస్తారని, మందులు ఇవ్వాల్సిన బాధ్యత, గడువు ముగిసిందా లేదా చూసుకోవాలిసిన బాద్యత ఫార్మసీ అధికారులదేనని ఆయన అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే ల్యాబ్ టెక్నీషియన్ లు ప్రతి రోజు వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వారికి రక్త పరీక్ష శాంపిల్స్ తీసి జిల్లాలోని టీ హబ్ కి పంపించి వారి రిపోర్ట్ లు సకాలములో అందే విదంగా చూడాలని ఆయన తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటరులు విధిగా ప్రతి ఆరోగ్య కార్యక్రమం రిపోర్ట్ లను అంతర్జాలము లో నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ లు రాజు, పురుషోత్తమ్, గీత, శారధ, ఎంపిహెచ్ఈఓ లు స్వామి, లోక్య, గోపిచంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడులకు బదులు ఇవ్వడం సరైనదే

ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన జగన్

**అమరావతి,మే7(సాక్ష్యం):** పాకిస్తాన్‌పై భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు నిర్వహించడాన్ని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్వాగతించారు. పహల్గాం ఉగ్ర దాడి ఘటనకు భారత సైన్యం సరైన నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. భారత్‌లో రక్తపాతం సృష్టిస్తున్న ఉగ్రవాదుల, వారి శిబిరాలు, స్థావరాలపై చర్యలు అనివార్యం అని పేర్కొన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్నది దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం అని టీ–÷–వట్ చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'ఉగ్రవాద స్థావరాలు, శిబిరాలపై దాడి అనివార్య చర్య. భారత్‌లో రక్తపాతం సృష్టిస్తున్న ఉగ్రవాదుల, వారి శిబిరాలు, స్థావరాలపై చర్యలు అనివార్యం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్న దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం. కశ్మీర్‌లోని పహల్గావ్‌లో ఉన్న బైసరన్ వ్యాలీకి పర్యాటకులుగా వెళ్లిన అమాయక పౌరులపై ఉగ్రవాదుల దాడి మానవత్వంపై జరిగిన దాడి. అలాంటి ఉగ్ర చర్యలపై భారత రక్షణ దళాలు గట్టిగా స్పంంచాయి. ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య. భారత రక్షణ బలగాలకు యావత్ దేశం అండగా నిలుస్తుం. దేశ పౌరుల భద్రత ధ్యేయంగా రక్షణ బలగాలు తీసుకుంటు–న్న చర్యలకు దేశమంతా మద్దతుగా నిలుస్తోందని పేర్కొన్నారు.

# భూమిని లాగేసుకున్న వైకాపా నేతలు

పురుగులమందు డబ్బాలతో రైతు కుటుంబం ఆందోళనం

**ఒంగోలు,మే7(సాక్ష్యం):** మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఉదయం పురుగుల మందు డబ్బాలతో బోడపాడు రైతు కుటుంబం ధర్నా చేపట్టిం. తమ భూమిని గత వైసిపి ప్రభుత్వంలో వైసీపీ సర్పంచ్ బంధువులు అక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్నారని బాధితులు వాపోయారు. భూమి విషయాన్ని అడిగితే తమపై దాడి చేశారని కన్నీటి సంద్రమయ్యారు. తమ భూమిని గత వైసిపి ప్రభుత్వంలో వైసీపీ సర్పంచ్ బంధువులు అక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్నారని బాధితులు వాపోయారు. భూమి విషయాన్ని అడిగితే తమపై దాడి చేశారని కన్నీటి సంద్రమయ్యారు. అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ స్పంంచడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగే వరకు సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి పోయేది లేదని పురుగుల ముందు డబ్బాలతో బాధితులు అక్కడే బైఠాయించారు. రైతు కుటు–ంబం నిరసనకు తహశీల్దార్ చిరంజీవి స్పందించారు. కారకులకు నోటీ–సులిచ్చి న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

# ధోనీ రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా?

కెప్టెన్ కూల్‌గా క్రికెట్‌లో గుర్తింపు పొందిన భారత క్రికెట్ మాజీ కెప్టెన్‌గా మహేంద్ర సింగ్ ధోని ఎట్టకేలకు రిటైర్మెంట్ ప్రకటించనున్నాడు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయని.. ఈ సీజన్ చివరి రోజు 'గుడ్‌బై' ప్రకటన చేసే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఘోరంగా విఫలమై పాయింట్ల పట్టికలో చివరన నిలుస్తోంది. జట్టు గడ్డు పరిస్థితుల్లో ఉండడం.. ఫామ్‌లో లేకపోవడం వంటి కారణాలతో ఇక ధోనీ వైదొలుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2023లో తన 5వ ట్రోఫీని గెలుచుకున్న తర్వాత ధోని రిటైర్మెంట్ ప్రకటిస్తాడని అందరూ భావించారు. కానీ నాటి నుంచి నేటి వరకు ఇంకా రిటైర్‌మెంట్ ప్రకటించకపోగా క్రికెట్‌లో మాత్రం ఆయన రిటైర్మెంట్ తీవ్ర చర్చ నడుస్తోంది. రెండు సీజన్లుగా ధోనీ తన అభిమానుల కోసం మాత్రమే ఆడుతున్నాడు. చివరి రెండు ఓవర్లలో మాత్రమే బ్యాటింగ్‌కు వచ్చే ధోని ఇప్పటికీ వికెట్ కీపింగ్‌లో ఎప్పటిలాగే చురుగ్గా ఉన్నాడు. బ్యాటింగ్‌లో.. నాయకత్వంలో కూడా ధోనీ విఫలమవుతున్నాడనే చర్చ జరుగుతోంది. ఈ పరిస్థితిలో ధోని తన రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడని విస్తృతంగా చర్చ జరిగింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధోని ఆట చూడటానికి అతడి తల్లిదండ్రులు స్టేడియానికి వచ్చారు. చెన్నైలో జరిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్ కోసం ధోని తల్లిదండ్రులు, భార్య, పాప ప్రత్యక్షమైన విషయం తెలిసిందే.భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా.. ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా ఎంఎస్ ధోనీ విజయవంతం సాధించాడు. విజయాలకు పెట్టింది పేరుగా ధోనీ నిలిచాడు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్‌గా ఇప్పటివరకు అతను 5 ట్రోఫీలను గెలుచుకున్న విషయం తెలిసిందే. అతను 2024లో తన కెప్టెన్సీని రుతురాజ్ గైక్వాడ్‌కు ఇచ్చాడు. అప్పటి నుంచి ధోనీ చెన్నై తరపున ఆటగాడిగా మాత్రమే




కొనసాగుతున్నాడు. చేతి గాయం కారణంగా రుతురాజ్ మొత్తం ఐపీఎల్ నుంచి వైదొలగడంతో ధోని మరోసారి కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాల్సి వచ్చింది.ఐపీఎల్ 2025 సీజన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు వారి అభిమానులకు చేదు జ్ఞాపకంగా మిగిలిపోయేది. మెగా వేలం తర్వాత జట్టు కలయిక సరిగ్గా లేదు. వరుస ఓటములతో ఈ సీజన్‌లో అత్యంత ఘోర ప్రదర్శన చేసింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో రెండు విజయాలను మాత్రమే నమోదు చేసింది. ఒకటి రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంలో అయితే.. ఒకటి ధోని నాయకత్వంలో గెలిచింది. ఐపీఎల్‌లో వరుసగా రెండేళ్లుగా ప్లే ఆఫ్ రౌండ్‌కు చెన్నై జట్టుఅర్హత సాధించకపోవడం ఇదే తొలిసారి. ఓటమికి ప్రధాన కారణం రాహుల్ తిరుపతి, విజయ్ శంకర్, దీపక్ హుడాల పేలవమైన ప్రదర్శనగా చర్చ జరుగుతోంది.

# నేను రోహిత్‌ను గౌరవిస్తాను..

## మా మధ్య విభేదాలు లేవు.. టీఆర్పీ పెంచుకోవడానికి పుకార్లు
## గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు

**ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఇండియాఎ2047 సమ్మిట్ "టీమ్ ఇండియా - ఆల్ ఫర్ వన్, వన్ ఫర్ ఆల్" అనే సెషన్‌ను ఎంతో ఆసక్తిగా సాగింది. ఇందులో మాజీ క్రికెటర్, ప్రస్తుత టీం ఇండియా మెయిన్ కోచ్ గౌతమ్ గంభీర్ పాల్గొన్నారు. ఈ సెషన్ గంభీర్ కోచ్‌గా ప్రయాణం, భవిష్యత్తు పట్ల అంచనాలు, టీంను నడిపించడంలో సవాల్‌లు అన్నింటిపై మాట్లాడారు. అద్భుతమైన ప్రారంభంతో కోచింగ్ పదవి చేపట్టిన గంభీర్ శ్రీలంక, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన పరాజయాలు గంభీర్‌పై విమర్శలకు కారణయ్యాయి. తర్వాత దుబాయ్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయం దిశగా భారత్‌ను నడిపించారు. కామెంటరీ బాక్స్‌లో కూర్చుని తనను ప్రశ్నించేవారు భారత క్రికెట్‌ను వారి కుటుంబ ఆస్తిగా భావిస్తారని అన్నారు.**

గాజు ఇంట్లో ఉంటూ ఇతరుల ఇళ్లపై రాళ్ళు విసిరే ముందు 10 సార్లు ఆలోచించాలని సూచించారు. మేఘా ప్రసాద్‌తో జరిగిన సంభాషణలో గంభీర్ గత ప్రయాణం గురించి, ఆటగాడి నుంచి కోచ్‌గా మారడంలో సవాళ్లు, ఒత్తిళ్ల నిర్వహణలో సమతుల్యత, నాయకత్వంపై ఫిలాసఫీ వివరించారు.

'కొంతమంది' వ్యాఖ్యాతలు, నిపుణులు తనను, భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా తన పదవీకాలాన్ని విమర్శించడానికి ఏ అవకాశాన్ని ఎలా వదులుకోలేదో వివరించడంతోనే గంభీర్ ప్రసంగం ప్రారంభించారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో విభేదాలు ఉన్నాయనే పుకార్లకు చెక్ పెట్టారు. సెషన్ అంతటా గౌతమ్ గంభీర్ అనేక ప్రశ్నలు సంధించారు. కోల్‌కతా నైట్ రైడర్స్‌ను తాను మిస్ అవ్వనని చెప్పారు. రోహిత్ శర్మ, గౌతమ్ గంభీర్ మధ్య విభేదాలు ఉన్నాయని పుకార్లు వస్తున్నాయని అడిగితే… "ముందుగా ఇలాంటి ప్రశ్నలు అడిగే వ్యక్తులు ఎవరు అని నేను అడగాలనుకుంటున్నాను? సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్‌లను నడుపుతున్న వ్యక్తులు తమ టీఆర్పీని పెంచుకోవడానికి ఇది చెబుతున్నారు." 2 నెలల క్రితం టీమ్ ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుందని గంభీర్ అన్నారు. "మనం ఛాంపియన్స్ ట్రోఫీని గెలవకపోతే, మీడియాలో నన్ను ఎలాంటి ప్రశ్నలు అడిగేవారో నాకు తెలియదు" అని అన్నారు. భారత జట్టు కోచ్, కెప్టెన్ కలిసి 2 నెలల క్రితం ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్నారని, అయినప్పటికీ అలాంటి ప్రశ్నలు అడగడం సరైనది కాదని గంభీర్ అన్నారు."రోహిత్ శర్మ భారత క్రికెట్‌కు చేసిన దాని సేవ పట్ల నాకు చాలా గౌరవం ఉంది. రోహిత్ జట్టులోకి వచ్చినప్పుడు కూడా గౌరవంగా చూశాను. భవిష్యత్తులో కూడా నా ఆలోచన అలాగే ఉంటుంది. టీఆర్పీ పెంచడానికి అలాంటి ప్రశ్నలు అడిగే వ్యక్తులు తమ పరిశోధనను సరిగ్గా చేయాలి" అని అన్నారు. 2025 ఫైనల్ స్టేజ్‌కు చేరుకుంది. ఆ తర్వాత టీం ఇండియా ఇంగ్లాండ్‌లో పర్యటించాల్సి ఉంది. భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరుగుతుంది. ఇంగ్లాండ్ పర్యటన కోసం భారత జట్టు ఎలా ఉంటుందనే ప్రశ్నలు వస్తున్నాయి. టెస్ట్ జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్థానంపై అనుమానాలు ఉన్నాయి. దీనికి సమాధానంగా గౌతీ మాట్లాడుతూ... జట్టు ఎంపిక సెలక్షన్ కమిటీ ద్వారా జరుగుతుంది. కాబట్టి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీని జట్టులో చేర్చుకోవడం తన చేతుల్లో లేదని అన్నారు. కోచ్‌గా తన పని జట్టు నుంచి ఉత్తమ ప్లేయింగ్-11ని సిద్ధం చేయడమేనని గంభీర్ తెలిపారు."కోచ్ మాత్రమే జట్టును సిద్ధం చేస్తాడనే ఈ నమ్మకాన్ని తొలగించండి. నా కంటే ముందు ఉన్న కోచ్‌లు జట్టును ఎంపిక చేసేవారు కాదు, నేను కూడా అలా చేయను. సెలెక్టర్లు నా కంటే బాగా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పగలిగేవారు."గౌతమ్ గంభీర్ రాబోయే 2 సంవత్సరాలు టీమ్ ఇండియా ప్రధాన కోచ్‌గా కొనసాగనున్నారు. అటువంటి పరిస్థితిలో, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు బ్లూప్రింట్‌లో తాను తయారు చేసిన జట్టులో స్థానం ఇచ్చారా లేదా అని కూడా గంభీర్‌ను అడిగింది ఏబీపీ. "ఇద్దరూ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వగలిగితే, విరాట్, రోహిత్ కచ్చితంగా టీమ్ ఇండియాలో భాగంగా ఉంటారు. మీరు మీ కెరీర్‌ను ఎప్పుడు ప్రారంభించి ముగించాలి అనేది మీ వ్యక్తిగత నిర్ణయం. మీ కెరీర్ ఎప్పుడు ముగియాలో ఏ బీసీసీఐ, కోచ్ లేదా సెలెక్టర్ మీకు చెప్పలేరు. ఎవరూ మిమ్మల్ని బ్యాన్ చేయలేరు. మీరు ఫిట్‌గా ఉంటే, 40, 45 సంవత్సరాల వయస్సు వరకు ఆట కొనసాగించవచ్చు."తనపై వస్తున్న విమర్శలు, ఆరోపణలపై గంభీ ఘాటుగా స్పందించారు. ఇలాంటివి తాను ఎప్పుడో ఊహించానని అన్నారు. కానీ 'భారతదేశాన్ని గర్వపడేలా' చేయాలనే తన ఉద్దేశ్యం నుంచి ఎప్పుడూ మరలలేదన్నారు. అది తన కెరీర్ చివరి రోజు వరకు ఉంటుందని గౌతమ్ అన్నారు. "నా ప్రయాణం ఎల్లప్పుడూ కొన్ని ఒడిదుడుకులను ఎదుర్కొంటూనే ఉంటుంది. భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా నా ఉద్యోగం ప్రశంసలు, విమర్శలను ఎదుర్కొంది. నేను ఇప్పటికీ అలాగే ఉన్నాను, ఎందుకంటే గ్రాఫ్ ఎల్లప్పుడూ హెచ్చు తగ్గులను చూస్తుంది. ""నా కోచింగ్ కెరీర్‌లో కేవలం 8 నెలలకే విమర్శలను నేను స్వాగతిస్తున్నాను. అయినా సరే బాగానే ఉన్నాను. కానీ 20-25 సంవత్సరాలుగా కామెంటరీ బాక్స్‌లో కూర్చున్న కొంతమంది వ్యక్తులు నా ప్రతి చర్యను ప్రశ్నిస్తూనే ఉన్నారు. ""వారు 'భారత క్రికెట్ వాళ్ల సొంత జాగీర్ అనుకుంటున్నారు' పూర్తిగా తప్పు భారత క్రికెట్ ఈ దేశంలోని 140 కోట్ల జనాభాకు చెందినది. అది ఎప్పటికీ అలాగే ఉంటుంది." "నా కోచింగ్ నుంచి, నా బ్యాటింగ్ రికార్డుల వరకు, నా కంకషన్ వరకు, వారు ప్రతిసారీ నాపై ప్రశ్నలు సంధించారు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజేత జట్టుకు కేటాయించిన బహుమతి డబ్బుపై కూడా. ఈ దేశంలోని అందరికీ నేను నా వస్తువులను ఎక్కడ ఉంచాలో, ఎక్కడ ఉంచానో చెప్పనవసరం లేదు, కానీ దేశంలో నివసిస్తున్నప్పుడు డబ్బు సంపాదించి, ఆపై వారి ఇష్టానుసారం వెళ్లిపోతున్న ఎంఆర్‌ఐలు చాలా మంది ఉన్నారు.""నేను నా చివరి శ్వాస వరకు భారతీయుడిగా ఉంటాను పన్ను ఆదా చేయడానికి నేను ఎంఆర్‌ఐ ని కాను."అని అన్నారు.







# ప్లే ఆఫ్స్‌కు ముంబయి కష్టమేనా?

ఐపీఎల్‌లో వరుస విజయాలతో జోరుమీదున్న ముంబయి ఇండియన్స్‌కు బ్రేక్ పడింది. మంగళవారం వాంఖడే వేదికగా గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఓడిపోయింది. ఉత్కంఠ బరిత మ్యాచ్‌లో గుజరాత్ డక్ వర్త్ లూయిస్ ప్రకారం 3 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో గుజరాత్ పాయింట్ల పట్టికలో టాప్‌లోకి దూసుకెళ్లగా, ముంబయి నాలుగో స్థానానికి పడిపోయి ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఈ సీజన్‌ను పేలవంగా ఆరంభించిన ఉన్నట్లుండి ఫామ్‌ను అందుకుని, వరుసగా ఆరు విజయాలతో ప్రత్యర్థులకు దడ పుట్టించింది. అదే ఊపులో గుజరాత్‌పైనా నెగ్గి, ప్లే ఆఫ్స్ అవకాశాలు మెరుగుపర్చుకోవాలని భావించింది. కానీ సొంతగడ్డపై ముంబయికి షాక్ తగిలింది. దీంతో ముంబయి ఖాతాలో 12 మ్యాచ్‌ల్లో 7 విజయాలతో 14 పాయింట్లు ఉన్నాయి. ప్రస్తుతం పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. దీంతో సమీకణాలు మారిపోయాయి. అధికారికంగా ఏ జట్టు కూడా క్వాలిఫై అవ్వలేదు. ముంబయి ఇండియన్స్ ఐపీఎల్- 18లో మరో రెండు లీగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. మే 11న పంజాబ్ కింగ్స్, మే 15న ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఇందులో ఢిల్లీతో మ్యాచ్ సొంత వేదిక వాంఖడేలో ఆడదనుండడం కలిసొచ్చే అంశం. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధిస్తే ముంబయి ఖాతాలో 18 పాయింట్లు ఉంటాయి. అప్పుడు ఈజీగా ప్లే ఆఫ్స్‌కు వెళ్లిపోవచ్చు.పంజాబ్, ఢిల్లీ కుడా ప్లే ఆఫ్స్ రేసులో ఉన్నందున మ్యాచ్‌లు అంత ఈజీగా ఉండకపోవచ్చు. వాళ్లు కూడా విజయం కోసం బలమైన జట్టుతోనే దిగుతారు. అయితే ఈ రెండింట్లో ఒక మ్యాచ్‌లో ఓడినా ముంబయికి ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉంటాయి. అదే రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడితే కాస్త కష్టమవుతుంది. కానీ, అసాధ్యమేమీ కాదు. మెరుగైన రన్ రైట్ ఉన్న కారణంగా ముంబయి 14 పాయింట్లతోనూ క్వాలిఫై అయ్యే ఛాన్స్ ఉంటుంది. కానీ ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. మరోవైపు, ఓ జట్టు కూడా అధికారికంగా ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకోలేదు. గుజరాత్ (16 పాయింట్లు) మెరుగైన రన్‌రేట్ వల్ల టాప్‌లో ఉండగా, ఆర్సీబీ (16), పంజాబ్ (15) తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఈ జట్లన్నింటికి ఇంకా మూడు మ్యాచ్‌లు మిగిలి ఉండడం కలిసొచ్చే అంశం.




# కోహ్లీలా మరే ఆటగాడు ఒంటి చేత్తో మ్యాచ్‌లు గెలిపించలేరు

## కోహ్లీపై వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంస జల్లు

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్(ఆర్‌సీబీ) స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంస జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీలా మరే ఆటగాడు ఒంటి చేత్తో మ్యాచ్‌లు గెలిపించలేరని, అందుకే అతన్ని గోట్(గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్)గా, దిగ్గజ ప్లేయర్‌గా పిలుస్తారని చెప్పాడు. క్రిక్‌బజ్ షోలో సెహ్వాగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు.'జనాలు విరాట్ కోహ్లీ గోట్ లేదా లెజెండ్ అని ఎందుకు పిలుస్తారు? అంటే.. అతను ఒంటి చేత్తో మ్యాచ్‌లను గెలిపిస్తాడు. తన జట్టు ఓడిపోకుండా చూసుకుంటాడు. అతను క్రీజులో ఉన్నాడంటే జట్టు విజయం ఖాయమని అనుకునేలా భరోసా ఇస్తాడు. విరాట్ కోహ్లీ కంటే భారీ సిక్సర్లు, మెరుగైన షాట్స్ కొట్టే ఆటగాళ్లు చాలా మంది ఉన్నారు. కానీ కోహ్లీలా ఒంటి చేత్తో మ్యాచ్ గెలిపించే ఆటగాళ్లు లేరు. అతను ఒక్కసారే కాదు.. ప్రతీసారి మ్యాచ్‌లను గెలిపిస్తాడు.'అని వీరేంద్ర సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో విరాట్ కోహ్లీ అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఇప్పటి వరకు జరిగిన 11 మ్యాచ్‌ల్లో 143.46 స్ట్రైక్‌రేట్, 63.13 సగటుతో 505 పరుగులు చేశాడు. ఇందులో 7 హాఫ్ సెంచరీలు ఉండగా.. అత్యధిక స్కోర్ 73 నాటౌట్. ఈ టోర్నీలో కోహ్లీ ఇప్పటి వరకు 18 సిక్సర్లతో పాటు 44 బౌండరీలు కొట్టాడు.విరాట్ కోహ్లీతో పాటు ఇతర ఆటగాళ్లు కూడా సత్తా చాటడంతో ఆర్‌సీబీ మెరుగైన ప్రదర్శన చేస్తోంది. ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడి 8 విజయాలతో పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరో విజయం సాధిస్తే ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు కానుంది. ఆర్‌సీబీ తమ తదుపరి మ్యాచ్‌ను లక్నో సూపర్ జెయింట్స్‌తో శుక్రవారం ఆడనుంది.

# 'ఆపరేషన్ సిందూర్' ఐపీఎల్‌పై చూపనుందా?

2025 ఐపీఎల్ సీజన్ సజావుగా సాగిపోతోంది. ఉత్కంఠ భరిత మ్యాచ్‌లు, కళ్లు చెదిరే సిక్స్‌లతో ఆటగాళ్లు ప్రేక్షకులకు మజానిస్తున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటికే 56 మ్యాచ్‌లు ముగిశాయి. మరో 18 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఐపీఎల్ మే 25 దాకా జరగాల్సి ఉంది. అయితే పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై భారత్ తాజాగా జరిపిన దాడి, ఐపీఎల్ షెడ్యూల్‌పై ప్రభావం చూపనుందని ప్రచారం సాగుతోంది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ మంగళవారం అర్ధరాత్రి 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్ ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా దాడి




చేసింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడితో విరుచుకుపడింది. దీంతో ప్రస్తుతం భారత్- పాకిస్థాన్ మధ్య టెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఐపీఎల్ నిర్వహించడం కష్టమేనని, విదేశీ ప్లేయర్లను తమతమ క్రికెట్ బోర్డులు వెనక్కి రమ్మంటాయేమో? అని అభిమానుల్లో సందేహాలు తలెత్తుతున్నాయి. దీనిపై బీసీసీఐ స్పందించింది. ఈ సందేహాలపై క్లారిటీ ఇచ్చింది.దేశంలోని ప్రస్తుత పరిస్థితులను బీసీసీఐ గమనిస్తుందని బోర్డు మెంబర్ చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్' ఇంపాక్ట్ ఐపీఎల్‌పై ఉండదని స్పష్టం చేశారు. టోర్నీ యథావిధిగా సాగుతుందని బుధవారం ఉదయం వెల్లడించారు. 'ఐపీఎల్ షెడ్యూల్‌పై 'ఆపరేషన్ సిందూర్' ప్రభావం లేదు. భారత్‌లో ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీకి బ్రేక్ పడే ఛాన్స్ లేదు. పరిస్థితులు కఠినంగా మారితే అప్పుడు నిర్ణయం తీసుకుంటాం. ప్రస్తుతానికైతే అంతా షెడ్యూల్ ప్రకారమే జరుగుతుంది' అని బుధవారం బీసీసీఐ మెంబర్ ఒకరు మీడియాకు చెప్పారు. భారత్ కాకుండా వేరే దేశంలో ఇలాంటి పరిస్థితులు ఎదురైతే, విదేశీ క్రికెట్ బోర్డులు వెంటనే తమ క్రికెటర్లను వెనక్కి పిలిపించుకునేవి. కానీ, భారత్‌లో భద్రతా పరంగా ఇబ్బంది ఉండదని ఆ బోర్డు పెద్దలకు కూడా తెలుసునని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ విషయంపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ స్పందించారు. ఇప్పటివరకు విదేశీ క్రికెటర్లు ఎవరూ తమ భద్రతపై ఆందోళన చెందలేదని పేర్కొన్నారు. కాగా, భారత ఆర్మీ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై యావత్ దేశమంతా భద్రతా దళాలపై ప్రశంసలు కురిపిస్తోంది. దీనిపై క్రికెటర్లు కూడా స్పందించారు.



# ZEE5లో మే10 నుంచి నితిన్, శ్రీలీల హీరో హీరోయిన్లుగా వెంకీ కుడుముల దర్శకత్వంలో రూపొందిన బ్లాక్‌బస్టర్ మూవీ 'రాబిన్‌హుడ్' స్ట్రీమింగ్

డైనమిక్ స్టార్ నితిన్ హీరోగా బ్రిలియంట్ డైరెక్టర్ వెంకీ కుడుముల దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ ప్యాక్డ్ థ్రిల్లర్ 'రాబిన్‌హుడ్' మే10 నుంచి ప్రముఖ ఓటీటీ మాధ్యమం ZEE5లో స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ఈ సినిమాను ఓటీటీలో చూసి ఉర్రూతలూగించే సాహసానికి సిద్ధం కావాలని మేకర్స్ భావిస్తున్నారు. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం సస్పెన్స్, ట్విస్ట్స్, ఎవరూ ఊహించలేని మలుపులతో సాగే కథనంతో ఆకట్టుకుంటుంది. రాబిన్‌హుడ్ చిత్రం నేరానికి అధికారం తోడైతే ఎంత శక్తివంతంగా ఉంటుందో ఆ శక్తిని తెలియజేసే నేర ప్రపంచానికి ప్రేక్షకులను సరికొత్తగా తీసుకెళుతుంది. సినిమాలో ప్రముఖ నటీనటులందరూ ప్రధాన పాత్రల్లో నటించారు. సినిమా చూసే ప్రేక్షకులు ఉహించలేని గ్రిప్పింగ్ స్టోరీ లైన్‌తో సాగే ఈ చిత్రంలో ప్రేక్షకులు కోరుకునే హై ఓల్టేజ్ యాక్షన్ కూడా ఉంటుంది. ఈ చిత్రం మే 10 నుండి జీ తెలుగు శాటిలైట్ మరియు ZEE5 తమిళ్‌లో ప్రత్యేకంగా స్ట్రీమింగ్ కానుంది.

రాబిన్‌హుడ్ చిత్రం సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా ఆడియెన్స్‌ను అలరిస్తుంది. కథ విషయానికి వస్తే.. రామ్ (నితిన్) ఓ అనాథ, తెలివైన యువకుడు. కొన్ని పరిస్థితుల కారణంగా తనొక రాబిన్‌హుడ్‌గా మారి ధనవంతుల నుంచి డబ్బును దొంగిలించి అవసరమైన వారికి సాయం చేస్తుంటాడు. అనుకోకుండా అంతర్జాతీయ డ్రగ్స్ సామ్రాజ్యానికి రాజమైన వ్యక్తితో తలపడాల్సి వస్తుంది. అక్కడి నుంచి రామ్ కథ ప్రమాదకరమైన మలుపు తీసుకుంటుంది. తను నీరా (శ్రీలీల)తో కలిసి అత్యంత ప్రమాదకరమైన దొంగతనాలు, ప్రాణాంతకమైన సవాళ్లను ఎదుర్కొనటానికి సిద్ధమవ ుతాడు. అంతా బాగుందని భావిస్తున్న తరుణంలో కథ అతి పెద్ద ట్విస్ట్ తిరుగుతుంది. అప్పుడు రామ్, నీరా ఏం చేశారు? సమస్య నుంచి ఎలా బయటపడ్డారు? అనే ట్విస్ట్ ఏంటి? అనే అంశాలు ప్రేక్షకులను ఎంతో ఉత్కంఠతకు లోను చేస్తాయి.

ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు వెంకీ కుడుముల మాట్లాడుతూ "రాబిన్‌హుడ్ చిత్రాన్ని తెరకెక్కించటం ఎంతో హ్యాపీగా ఉంది. థియేటర్స్‌లో ప్రేక్షకులను మెప్పించిన ఈ చిత్రం ఇప్పుడు ZEE5 ద్వారా అలరించనుంది. హై వోల్టేజ్ యాక్షన్, సస్పెన్స్, ఎమోషన్స్‌తో కథను తయారు చేశాను. దీనికి హీరో నితిన్ తనదైన నటనతో ప్రాణం పోశాడు. తన నిబద్ధతతో పూర్తిస్థాయి నటనను ప్రదర్శించారు. ఈ ప్రయాణంలో ఇప్పుడు ZEE5 కలిసి రావటం ఎంతో ఆనందంగా, అద్భుతంగా ఉంది. భవిష్యత్తులో ఇలాంటి భాగస్వామ్యాలతో మరిన్ని సినిమాలను చేయాలనుకుంటున్నాను. కేవలం దొంగతనాలు, ఎమోషన్స్, నాటకీయతకు సంబంధించిన కథ మాత్రమే కాదు.
సమాజంలో జరిగే తప్పులను సరిదిద్దటానికి ఓ బాటను ఎంచుకున్న మనిషి గురించి కథ. ఉత్కంఠతతో సాగే ఈ సినిమాను జీ5లో ప్రేక్షకులు ఎలా ఎంజాయ్ చేస్తారో చూడాలని ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నాను" అన్నారు.
హీరో నితిన్ మాట్లాడుతూ "రాబిన్‌హుడ్ ఓ సాధారణమైన హీరో కాదు.. తెలివైనవాడు.. ఎలాంటి భయంలేనివాడు, సమాజంలో తప్పులను సరిదిద్దట ానికి ఎంత దూరమైనా వెళ్లే వ్యక్తి. ఆధునిక రాబిన్‌హుడ్‌గా ధనవంతుల నుంచి దొంగతనం చేసి పేదవారికి సాయం చేసే పాత్రలో నటించటం ఓ కొత్త అనుభవాన్నిచ్చింది. ఈ జర్నీ ఎంతో థ్రిల్లింగ్‌గా అనిపించింది. ఇప్పుడు జీ5 ప్రేక్షకులను ఈ సినిమా ఎలా ఆకట్టుకుంటుందో చూడాలని ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నాను. యాక్షన్, డ్రామా, ఊహించని ట్విస్ట్‌లతో రోలర్‌కోస్టర్‌లా అందరినీ అలరిస్తుంది. సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌గా రాబిన్‌హుడ్ మెప్పిస్తుంది" అన్నారు.

హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ "రాబిన్‌హుడ్ చిత్రంలో తెలివైన, ధైర్యవంతురాలైన, సవాళ్లను స్వీకరించే నీరా అనే అమ్మాయి పాత్రలో నటించాను. నా పాత్రలో చాలా కోణాలున్నాయి. నితిన్‌తో కలిసి నటించటం అద్భుతం. నితిన్ పాత్రను డిజైన్ చేసిన తీరు, తెరకెక్కించిన విధానం సూపర్బ్. తను రాబిన్‌హుడ్ పాత్రలో ఒదిగిపోయాడు. డైరెక్టర్ వెంకీ కుడుములతో కలిసి సినిమా చేయటం అనే కల ఈ చిత్రంతో నేరవేరింది. ఆయన విజన్ మా అందరిలో బెస్ట్ ఔట్‌పుట్ తీసుకొచ్చింది. కథలో యాక్షన్, ఎమోషన్స్, కామెడీ వంటి అంశాలను సినిమాగా మలిచిన తీరు చాలా చక్కగా ఉంది. థియేటర్స్‌లో అలరించిన ఈ సినిమా ఇప్పుడు జీ5లో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతుంది. ఊహించని ట్విస్టులతో, మలుపులతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే కథతో సినిమా తెరకెక్కింది. ప్రేక్షకులు సినిమాను తప్పకుండా ఎంజాయ్ చేస్తారు. ఈ అద్భుతమైన ప్రయాణంలో భాగం కావటం ఎంతో ఆనందంగా ఉంది" అన్నారు.

★ మే10 న జీ5లో స్ట్రీమింగ్ కానున్న రాబిన్‌హుడ్ చిత్రాన్ని చూసి ఎంజాయ్ చేయండి..


ZEE5 గురించి..

ZEE5 భారతదేశం మరియు భారతదేశంలో అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ మరియు లక్షలాది మంది వినోద ప్రియులకు బహుభాషా కథకుడు. ZEE5 గ్లోబల్ కంటెంట్ పవర్‌హౌస్ అయిన ZEE ఎంటర్‌టైన్ మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (ZEEL) నుండి వచ్చింది. వినియోగదారులకు ఎంపిక చేసుకునే తిరుగులేని వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్; ఇది 3,400+ కంటే ఎక్కువ సినిమాలు; 200+ టీవీ షోలు, 170+ ఒరిజినల్స్, 5 లక్షల+ గంటల ఆన్–డిమాండ్ కంటెంట్‌తో కూడిన విస్తారమైన మరియు విభిన్నమైన కంటెంట్ లైబ్రరీని అందిస్తుంది. 12 భాషలలో (ఇంగ్లీష్, హిందీ, బెంగాలీ, మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, మరాఠీ, ఒరియా, భోజ్‌పురి, గుజరాతీ మరియు పంజాబీ) విస్తరించి ఉన్న కంటెంట్ ఆఫర్‌లో ఉత్తమ ఒరిజినల్స్, భారతీయ మరియు అంతర్జాతీయ సినిమాలు, టీవీ షోలు, సంగీతం, పిల్లల ప్రదర్శనలు, ఎడ్‌టెక్, సినీప్లేలు, వార్తలు, లైవ్ టీవీ మరియు ఆరోగ్యం & జీవనశైలి ఉన్నాయి. గ్లోబల్ టెక్ డిస్రప్టర్లతో భాగస్వామ్యం నుండి ఉద్భవించిన బలమైన డీప్–టెక్ స్టాక్, ZEE5 బహుళ పరికరాలు, పర్యావరణ వ్యవస్థలు, ఆపరేటింగ్ సిస్టమ్‌లలో 12 నావిగేషనల్ భాషలలో సజావుగా మరియు హైపర్–వ్యక్తిగతీకరించిన కంటెంట్ వీక్షణ అనుభవాన్ని అందించడానికి వీలు కల్పించింది.

## టెర్రరిజం, దేశ భక్తి వంటి అంశాలతో అందరినీ ఆకట్టుకునేలా '6జర్నీ' చిత్రాన్ని తెరకెక్కించాం - దర్శకుడు బసీర్ ఆలూరి

రవి ప్రకాష్ రెడ్డి, సమీర్ దత్త, టేస్టీ తేజ, పల్లవి, రమ్యా రెడ్డి తదితరులు ప్రధాన పాత్రల్లో పాల్యం శేషమ్మ, బసిరెడ్డి సమర్పణలో అరుణ కుమారి ఫిలింస్ బ్యానర్‌పై రూపొందిన చిత్రం '6జర్నీ. బసీర్ ఆలూరి దర్శకత్వంలో పాల్యం రవి ప్రకాష్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సెన్సార్ సహా అన్నీ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మే 9న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు బసీర్ మాట్లాడుతూ..

★ సినిమా ఇండస్ట్రీలో ఎన్నో కష్టాలు పడ్డాను. ఇది వరకు తెలుగులో సమరం, కన్నడలో మరో చిత్రాన్ని చేశాను. ఇప్పుడు నా మూడో సినిమా 6 జర్నీ అంటూ ఆడియెన్స్ ముందుకు వస్తున్నాను. ఇది ఆరుగురి జీవిత ప్రయాణం.



గోవా ట్రిప్‌ను ఎంజాయ్ చేసి సూసైడ్ చేసుకోవాలని అనుకునే ఓ బ్యాచ్ కథే '6జర్నీ'. అలాంటి వారి ప్రయాణంలో ఎదురైన పరిస్థితులు ఏంటి? అన్నది ఈ సినిమా కథ.

★ సమీర్, పల్లవి జంట అద్భుతంగా నటించింది. కొత్త అబ్బాయి విలన్‌గా అభిరాం చక్కగా నటించారు. కొత్త మ్యూజిక్ డైరెక్టర్, కొత్త ఫైట్ మాస్టర్ ఇలా అందరూ అద్భుతంగా పని చేశారు. నిర్మాతది మా ఊరే. ఆయనకు సినిమా అంటే చాలా ఇష్టం. ఈ కథ ఆయనకు నచ్చడంతో ప్రాజెక్ట్ ముందుకు వచ్చింది.

★ వర్షాకాలంలో ఈ మూవీ షూటింగ్ చేశాం. షూటింగ్ సమయంలో ఎన్నో కష్టాలు వచ్చాయి. ప్రకృతి మాకు ఎంతో సహకరించింది. ఎన్ని అడ్డంకులు వచ్చినా షూటింగ్ సక్సెస్ ఫుల్‌గా కంప్లీట్ చేశాం.


★ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎన్ సింహా మంచి పాటల్ని ఇచ్చారు. మంచి సంగీతం, మంచి పాటలు ఉన్నాయి. ఆల్రెడీ మా పాట యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. మంచి కాన్సెప్ట్‌తో తీసిన ఈ చిత్రం అందరినీ ఆకట్టుకుంటుంది.

★ క్లైమాక్స్ చాలా గొప్పగా ఉంటుంది. శ్రీరాముడు పుట్టిన నేల మీద ఉగ్రవాదులు దాడి చేయడం ఏంటి? ఇక్కడ యువత ఎలా పోరాడాలి అంటూ దేశ భక్తిని రేకెత్తించేలా క్లైమాక్స్‌ను అద్భుతంగా తెరకెక్కించాం. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు తగ్గట్టుగా క్లైమాక్స్ ఉంటుంది. సినిమా పూర్తిగా టెర్రరిజం మీదే నడుస్తుంది. అనుకున్న బడ్జెట్ కంటే కాస్త ఎక్కువే అయింది. బోర్డర్‌లో సినిమా షూటింగ్, వర్షాకాలం అవ్వడంతో కాస్త బడ్జెట్ పెరిగింది.

★ మళ్లీ అక్టోబర్‌లో ఓ సినిమాను చేయబోతోన్నాను. ముంబై బ్యాక్ డ్రాప్‌లో ఆ చిత్రం ఉంటుంది. ఇంకా చర్చలు జరుగుతున్నాయి. పూర్తి వివరాలను త్వరలోనే తెలియజేస్తాను.

## 'కన్నప్ప' కోసం విష్ణు మంచు గ్లోబల్ ప్రమోషన్స్.. యూఎస్‌ఏ టూర్ ప్రారంభం

డైనమిక్ స్టార్ విష్ణు మంచు తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' ను ఓ మైలు రాయి చిత్రంగా మలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మార్కెట్‌ను స్టడీ చేస్తూ గ్లోబల్‌గా ప్రమోట్ చేసేందుకు రెడీ అవుతున్నారు. విష్ణు మంచు నటించిన ఈ హిస్టారికల్ మూవీ ప్రమోషన్స్‌ను అమెరికా నుంచి ప్రారంభించబోతున్నారు. కన్నప్ప USA టూర్ మే 8న న్యూజెర్సీలో ప్రారంభం కానుంది. అక్కడ విష్ణు నార్త్ బ్రున్స్‌విక్‌లోని రీగల్ కామర్స్ సెంటర్‌లో అభిమానులతో ముచ్చటించనున్నారు.మే 9న డల్లాస్‌కు బయలుదేరి వెళ్లి సాయంత్రం 7 గంటలకు గెలాక్సీ థియేటర్స్ గ్రాండ్‌స్కేప్, ది కాలనీ, టెక్సాస్ లో ప్రేక్షకులతో సందడి చేయనున్నారు. ఈ పర్యటన మే 10న శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియాలో ముగుస్తుంది. అక్కడ ఆయన ఉదయం 10:30 గంటలకు సినీ లాంజ్ ఫ్రీమాంట్ 7 సినిమాస్‌ను సందర్శిస్తారు. ఈ చిత్రం ఓవర్సీస్ విడుదలను వాసారా చూసుకుంటోంది. అనంతరం ఇండియాకు తిరిగి రానున్న విష్ణు.. దేశంలోని పలు నగరాల్ని చుట్టి రానున్నారు. ఆధ్యాత్మిక తీర్థయాత్రలు, అన్ని వర్గాల ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వడానికి, అన్ని ప్రాంతాల మీడియాతో విష్ణు మంచు ఇంటరాక్ట్ కానున్నారు. 'కన్నప్ప' నుంచి వచ్చిన భక్తి గీతం "శివా శివా శంకరా" విడుద లైనప్పటి నుంచి పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అయిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలోని లవ్ ట్రాక్ కూడా అందరినీ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు అందరి దృష్టి కన్నప్ప ట్రైలర్‌పై ఉందన్న సంగతి తెలిసిందే. ట్రైలర్ రిలీజ్‌తో ఒక్కసారిగా అంచనాలు ఆకాశాన్నంటుతాయి. జూన్ 27న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ ఇలా పలు భాషలలో 'కన్నప్ప' చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.



# సింగిల్ ఫస్ట్ నుంచి లాస్ట్ వరకు ఆడియన్స్ ని నవ్వించాలనే ఉద్దేశంతో తీసిన సినిమా

### కథ, స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉంటుంది. సమ్మర్ లో ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేసే సినిమా ఇది: హీరో శ్రీ విష్ణు

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ #సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. #సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో శ్రీవిష్ణు విలేకరుల స మావేశ ంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



–

అందరికీ నమస్కారం. మీ అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉంది. మే 9న సింగిల్ సినిమా రిలీజ్ కాబోతుంది. మొదటి నుంచి చివరి వరకు ప్రేక్షకుల్ని నవ్వించాలనే ఉద్దేశంతో తీసిన సినిమా ఇది. కొత్త కథ, స్క్రీన్ ప్లే ఉంటుంది. బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. ఇంటర్వెల్ క్లైమాక్స్ కొత్తగా ఉంటాయి. అన్ని సన్నివేశాలు కూడా మనల్ని మనం రిలేట్ చేసుకునేలా ఉంటాయి. యంగ్స్టర్స్ అందరికీ చాలా బాగా కనెక్ట్ అవుతుంది. అలాగే ఫ్యామిలీస్ కూడా హ్యాపీగా సినిమా చూడొచ్చు. మేము అనుకున్నది స్క్రీన్ మీదకి చాలా అద్భుతంగా వచ్చింది. ఆడియన్స్ సినిమా చూసి మనస్ఫూర్తిగా ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను.
–గీతా ఆర్ట్స్ లో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఎప్పటినుంచో గీతా ఆర్ట్స్ లో చేయాలి. లక్కీగా ఈ సినిమా కుదిరింది 100% కాన్ఫిడెన్స్ ఉన్న జోనర్ ఇది. ఈ జోనర్ లో గీత ఆర్ట్స్ తో చేయడం వెరీ వెరీ హ్యాపీ.

–డైరెక్టర్ కార్తీక్ రాజు గారితో నాకు టూ ఇయర్స్ ట్రావెల్ ఉంది. చాలా మంచి టీం తో కలిసి సినిమా చేశాం. సినిమా చూసి అందరూ హ్యాపీగా నవ్వుకుంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

–ఇప్పటివరకు విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ కూడా చాలా పాజిటివ్ గా ఉన్నాయి. ఇదంతా టీమ్ ఎఫర్ట్ అని భావిస్తున్నాను.

డైరెక్టర్ కార్తీక్ రాజుగారు ఈ సినిమా కథ చెప్పినప్పుడు.. ఫైనల్ అవుట్ చూసుకున్నాక మీకు ఎలా అనిపించింది?
–కథ చెప్పినప్పుడు చాలా మంచి ఎంటర్టైనర్ అవుతుందని నమ్మకం కలిగింది. ఫైనల్ గా సినిమా చూసుకున్న తర్వాత చాలా పెద్ద ఎంటర్టైనర్ అవుతుందని అనిపించింది.

**టైటిల్ సింగల్ అన్నారు.. ఇద్దరు హీరోయిన్స్ ఉన్నారు?**

–చాలా కొత్త క్లైమాక్స్ ఇది. అందరికీ నచ్చుతుంది. నా క్యారెక్టర్, వెన్నెల కిషోర్ గారి క్యారెక్టర్. ఇద్దరు హీరోయిన్స్ క్యారెక్టర్స్ ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. ఈ నాలుగు క్యారెక్టర్లు కూడా ఆడియన్స్ కి చాలా నచ్చుతాయి. క్లైమాక్స్ చాలా యూనిక్ గా ఉంటుంది. అందరిని ఎంటర్టైన్ చేస్తుంది.

–సినిమాని కంప్లీట్ గా హైదరాబాద్ లో తీసాం హైదరాబాద్ని చాలా కొత్తగా చూపించాం. ఈ మధ్యకాలంలో హైదరాబాద్ ని ఇంత కొత్తగా ఎవరు చూపించలేదు. చాలా బెస్ట్ మూమెంట్స్ ని క్యాప్చర్ చేశాం.

**వెన్నెల కిషోర్ గారి క్యారెక్టర్ గురించి?**

–మా ఇద్దరిలో ఎవరి క్యారెక్టర్ లేకపోయినా ఈ సినిమా లేదు. సినిమా చూసిన తర్వాత అది మీకే అనిపిస్తుంది. కిషోర్ గారు వచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్టుని 100% చేస్తున్నామని భావించాం.

**మీరు ఒక క్యారెక్టర్ కి ఒక క్యారెక్టర్ కి ట్రాన్స్ఫర్మేషన్ ప్రాసెస్ ని ఎలా చూస్తారు?**

–నేను ప్రతి క్యారెక్టర్ నీ ఎంజాయ్ చేస్తాను. డైరెక్టర్ తోనే ఎక్కువ ట్రావెల్ చేస్తాను. ఆ ట్రావెల్ లోనే 50% వచ్చేస్తుంది. తర్వాత లొకేషన్ లో ఇంకొంత క్యారెక్టర్ మీద కమాండ్ పెరుగుతుంది.

**మీరు డైలాగ్స్ లో సపరేట్ గా ఒక డిక్షన్ సృష్టించుకున్నారు.. దానికోసం ఎలాంటి ప్రాక్టీస్ చేస్తుంటారు?**

–ముఖ్యంగా యంగ్స్టర్స్ ఆ డైలాగ్ డిక్షన్ ని చాలా ఎంజాయ్ చేస్తున్నారు. వాళ్ళ కోసం నేను సపరేట్ గా కేర్ తీసుకుని చేస్తున్నాను. వీలైనంత వరకు ప్రేక్షకుల్ని నవ్వించాలనేది నా ఉద్దేశం.

**నిర్మాతల సపోర్ట్ గురించి?**

షూటింగ్ జరుగుతున్నంత సేపు చాలా కంఫర్ట్ ఇచ్చారు. పోస్ట్ ప్రొడక్షన్ లో కూడా చాలా కేర్ తీసుకున్నారు. వాళ్ళందరికీ చాలా అనుభవం ఉంది. కాబట్టి అంతా ఈజీగా జరిగింది.

**ఈ సినిమాలో మీ బాడీ లాంగ్వేజ్ కొత్తగా ఉంటుందా?**

అవునండి. ఇది ఒక లవ్ స్టోరీ. ఆ లవ్ స్టోరీ లో ఉన్న ఫ్రెష్నెస్ బాడీ లాంగ్వేజ్ లో కూడా ఉంటుంది. గత చిత్రాలతో పోల్చుకుంటే ఈ సినిమాలో ఒక డిఫరెంట్ బాడీ లాంగ్వేజ్ ఆడియన్స్ చూస్తారు.

**విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ గురించి?**

సినిమా ఒక హైపర్ ఎనర్జీతో వచ్చింది. దానికి తగ్గట్టు ఆయన ఎనర్జిటిక్ సాంగ్స్ ఇచ్చారు. ఆర్ఆర్ చాలా బాగా చేశారు. చాలా కొత్తగా ఉంటుంది. చాలా ఇన్నోవేటివ్ సౌండ్ ఉంటుంది

– వేల్ రాజ్ గారు సూపర్ సినిమాటోగ్రఫీ ఇచ్చారు. ఆయన హైదరాబాద్ ని చాలా కొత్తగా చూశారు. ఆ కొత్తదనం ఆడియన్స్ స్క్రీన్ మీద చూడబోతున్నారు.

**ఏదైనా ఒక స్టైల్ కొన్ని రోజుల తర్వాత బోర్ కొట్టేస్తుంది కదా.. ఫ్యూచర్లో ఒక కొత్త స్టైల్ ని పట్టుకోవడానికి మీ వైపు నుంచి ఎలాంటి ప్రయత్నం చేస్తుంటారు?**

–నేను ఇండస్ట్రీకి వచ్చి పదహారేళ్ల అవుతుంది. ఈ పదహారేళ్లలో ఎక్కడ కూడా బోర్ కొట్టించని సినిమాలే చేశానని భావిస్తున్నాను. రానున్న రొజులలో చాలా మార్పులు రాబోతున్నాయి. పెద్ద రెవల్యూషన్ రాబోతుంది. నెక్స్ట్ జనరేషన్ కిడ్స్ రాబోతున్నారు. ఆ మార్పు కి నేను సిద్ధంగా ఉన్నాను. ప్రతి క్యారెక్టర్ లో ది బెస్ట్ ఇచ్చుకుంటూ వెళ్తున్నాను.

**స్వాగ్ సినిమా విషయంలో ఎలా ఫీలవుతున్నారు?**

–సామజవరగమన, ఓం భీమ్ బుష్ సినిమాల తర్వాత వచ్చిన సినిమా కావడంతో స్వాగ్ ఒక ఫుల్ కామెడీ సినిమా అనుకున్నారు. మేము కూడా ప్రాపర్ కంటెంట్ ఇలా ఉంటుందని ప్రిపేర్ చేయలేకపోయాం. అందుకే చిన్న కన్ఫ్యూజన్ ఏర్పడిందని అనుకుంటున్నాను. ఫుల్ ఫన్ అని వచ్చిన వాళ్ళు కొంత డిసప్పాయింట్మెంట్ అయిన మాట నిజమే. ఒక డిఫరెంట్ కంటెంట్ సినిమా చూడాలనే ఆడియన్స్ కి సినిమా చాలా నచ్చింది. టెలివిజన్ లో వచ్చిన తర్వాత కూడా చాలా మంచి అప్లాజ్ వచ్చింది. ప్రయోగం చేసినప్పుడు వర్క్ కాకపోతే దానిని ఎక్స్పీరియన్స్ కింద చూడాలి. వర్క్ అయినా వర్క్ కాకపోయినా కొత్త ప్రయత్నం మానకూడదని నా అభిప్రాయం.

**కొత్తగా చేస్తున్న సినిమాలు గురించి?**

–మృత్యుంజయ అనే ఒక థ్రిల్లర్ చేస్తున్నాను. అలాగే ఒక ఫ్యామిలీ ఎంటర్టైనర్ చేస్తున్నాను.అలాగే ఒక ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో ఒక సినిమా చేస్తున్నాను.

# 23" లాంటి హానెస్ట్ ఫిల్మ్ ని సపోర్ట్ చేసి సక్సెస్ చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

### ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో ప్రియదర్శి

మల్లేశం, 8 A.M. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుంచి ప్రేరణ పొందిన మరో ఆసక్తి కరమైన ప్రాజెక్ట్ "23" తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఈ సినిమాని స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. సినిమా మే 16న గ్రాండ్ గా రిలీజ్ కానుంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. హీరో ప్రియదర్శి, ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ చీఫ్ గెస్ట్ లు గా హాజరైన ఈ వేడుకు గ్రాండ్ గా జరిగింది.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకలో అందరూ కూడా మనసు అంతరాళంలో నుంచి మాట్లాడినట్టుగా అనిపించింది. డైరెక్టర్ రాజ్ గారు వజ్ర సంకల్పంతో సినిమా తీస్తారు. నిలువెత్తు నిజాయితీ ఉన్న డైరెక్టర్ ఆయన. ఆయనలోని నిజాయితీ 23 సినిమాలో పనిచేసిన నటీనటులు టెక్నీషియన్స్ అందరిలోకి ప్రవహించి అందరూ కూడా చాలా నిజాయితీగా ఈ సినిమాకి పనిచేశారు. ఈ సినిమా కోసం పాటలు రాయడానికి సినిమాని చూడటం జరిగింది. సినిమా చూసిన తర్వాత దీనికి పాటలు రాయడం కంటే ఇంత మంచి సినిమాని ఆడియన్స్ లోకి ఎలా తీసుకెళ్లాలి, ఎలా రిలీజ్ చేయాలనే ఆలోచన ఎక్కువైంది. సృజనాత్మకతకి పెద్దపీట వేసే దర్శకుడు రాజ్ గారు. ఈ సినిమాలో మంచి సాహిత్యం రాసే అవకాశం దొరికింది. ఈ సినిమాలో నటించిన నటీనటులంతా చాలా సహజంగా పాత్రలలో ఒదిగిపోయారు. అసలు నటిస్తున్నారనే భావనే కలగలేదు. అంత సహజ సిద్ధంగా ఉంది. ఈ సినిమా చాలా పెద్ద విజయం సాధించబోతుంది. నటనపరంగా మరో స్థాయిలో ఉండబోతుందని నమ్మకం నాకు ఉంది. మల్లేశం సినిమా ప్రియదర్శి గారికి ఎలా నటుడిగా జన్మనిచ్చిందో ఈ సినిమా కూడా ఇందులో నటించిన నటీనటులందరికీ కొత్త జన్మ ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో మూడు పాటలు రాసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రాజ్ గారికి మరొకసారి ధన్యవాదాలు'అన్నారు

హీరో ప్రియదర్శి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఐదేళ్ల క్రితం ఇదే వేదిక మీద మల్లేశం ప్రీ రిలీజ్ ఈవెంట్ చేశాం. ఈ వేడుకకు నన్ను ఇన్వైట్ చేసిన రాజ్ గారికి థాంక్యూ. నా కెరీర్ కి కొత్త ఊపిరినిచ్చిన వ్యక్తి రాజ్ గారు. ఆ కృతజ్ఞతతో ఈ వేడుకకి రావడం జరిగింది. నాకు మల్లేశం లాంటి మంచి సినిమానిచ్చిన రాజ్ గారికి ఈ వేదిక మీద హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. '23' సినిమా కథ నాకు తెలుసు. ఈ కథని చేయమని రాజ్ గారు నా దగ్గరికి వచ్చారు. కొన్ని వేరే ప్రాజెక్ట్స్ వల్ల నేను చేయడం కుదరలేదు. చాలా గొప్ప సినిమా ఇది. ఇలాంటి గొప్ప ఆలోచన, కథతో ప్రేక్షకులు ముందుకు వస్తున్న రాజ్ గారిని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. చరిత్రలో ఇలాంటి ప్రశ్నలు అడగడం చాలా అవసరం. రాజుగారు లాంటి డైరెక్టర్ ప్రొడ్యూసర్ ఉండడం తెలుగు సినిమా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ ట్రైలర్ చూసిన తర్వాత నేను చేసుంటే బాగుండేదని చిన్నఈర్ష్య కలిగింది. ఇలాంటి ఇంపార్టెంట్ సినిమాని తప్పకుండా ఆడియన్స్ చూడాలి. తెలుగు సినిమా పాటకి కొత్త గౌరవం తీసుకొచ్చిన చంద్రబోస్ గారు ఈ వేదికపై ఉండడం చాలా ఆనందంగా ఉంది. చంద్రబోస్ గారి లాంటి గొప్ప రచయిత ఈ సినిమాకి పని చయడం చేయడం చాలా గర్వంగా ఉంది. తేజ, తన్మె తో పాటు ఈ సినిమాలో నటించిన నటీనటులందరికీ అభినందనలు. ఇలాంటి సినిమాలు తీసే బాధ్యత నటులుగా ఫిలిం మేకర్స్ గా మాపై ఎంత ఉందో ఇలాంటి మంచి సినిమాల్ని విజయవంతంగా ముందుకు నడిపించే బాధ్యత ప్రేక్షకులు పై కూడా ఉంది. మే 16 వ తారీఖున ఈ సినిమా తప్పకుండా థియేటర్స్ లో చూడండి. థాంక్ యూ' అన్నారు.

డైరెక్టర్ రాజ్ రాచకొండ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. చాలా స్ట్రాంగ్ టెక్నికల్ టీం తో చేసిన సినిమా 23. మార్క్ మ్యూజిక్ చేశారు. చంద్రబోస్ గారు, ఇండస్, రెహమాన్ లాంటి రచయితలు సినిమాకి పాటలు రాశారు. కార్తీక్, చిన్మయి, రమ్య బెహరా, కైలాష్ ఖేర్ లాంటి ప్రముఖ సింగర్స్ పాటలు పాడారు. చిన్న సినిమాల్లో ఇది చాలా పెద్ద సినిమా. థియేటర్ కోసం చాలా శ్రద్ధ తీసుకుని టెక్నికల్ గా చాలా ఫోకస్ తో చేసిన సినిమా ఇది. ఇది థియేటర్ కి పర్ఫెక్ట్ సినిమా. దయచేసి ఈ సినిమాని థియేటర్స్ లో చూడండి. అక్కడ చూస్తే ఓటిటిలో కూడా ఎంకరేజ్మెంట్ ఉంటుంది. ఇలాంటి



సినిమాలు థియేటర్స్ లో ఆడితే థియేటర్స్ కల్చర్ బావుంటుంది. ఇక్కడ పని చేసిన అందరూ కూడా ఫ్యూచర్లో పెద్ద సినిమాలకి వర్క్ చేస్తారు. ఇలాంటి సినిమాలుని ప్రభుత్వాలు కూడా ఎంకరేజ్ చేయాలని రిక్వెస్ట్ చేశాను. కమర్షియల్ క్యాలిక్యులేషన్స్ తో చేసిన సినిమా కాదిది. ఇలాంటి సినిమాలను మీడియా కూడా కాస్త ప్రోత్సహించాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాకి అందరి సహకారం ఉండాలని కోరుతున్నాను'అన్నారు.

తన్మె మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నా తొలి సినిమాకే చంద్రబోస్ గారు లిరిక్స్ రాయడం గొప్ప ఆనందాన్నిచ్చింది. ఇందులో ప్రతి పాట మా జర్నీని తెలియజేస్తుంది. అంత బ్యూటిఫుల్ గా లిరిక్స్ రాసిన చంద్రబాబు గారికి ధన్యవాదాలు. ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రాజ్ గారికి థాంక్యూ సో మచ్. ఒకడెబ్యు ఆర్టిస్ట్ కి ఫుల్ లెన్త్ రోల్ దొరకడం అదృష్టం. ఇది చాలా ఇంపార్టెంట్ ఫిలిం. ఒక ప్యూర్ లవ్ స్టోరీ ఉంది. తప్పకుండా ఈ సినిమాని అందరూ చూడాలి. మే 16న అందరూ ఈ సినిమాని చూసి మమ్మల్ని ప్రోత్సహించాలని కోరుకుంటున్నాను'అన్నారు

యాక్టర్ తేజ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. డైరెక్టర్ రాజ్ గారు వెరీ ప్యాసినేట్ ఫిలిం మేకర్. డబ్బులు కాదు మంచి సినిమా తీయాలని ఆయన ఎప్పుడూ తపన పడుతుంటారు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ విన్న తర్వాత చాలా ఎక్సైటింగ్ గా అనిపించింది. నేను జీవిస్తున్న జీవితానికి కంప్లీట్ గా ఆపోజిట్ గా ఉండే క్యారెక్టర్. అందరూ తప్పు చేస్తారు. కానీ ఒక తప్పు ఎందుకు చేశారో అనేది ఈ సినిమాలో చాలా కొత్త కోణంలో చూపించడం జరిగింది. ఈ వేడుకకి ప్రియదర్శి గారు చంద్రబోస్ గారు రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. చాలా ఇంపార్టెంట్ ఫిలిం ఇది. తప్పకుండా చూసి ఎంకరేజ్ చేస్తారని కోరుకుంటున్నాను.'అన్నారు

యాక్టర్ పవన్ రమేష్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ వేడుకలో చంద్రబోస్ గారిని కలవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఈ సినిమాకి పాటలు రాయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా కథ చదివినప్పుడు మూడు రోజులు నిద్ర పట్టలేదు. అంతలా కదిలించే సినిమా ఇది. ఇందులో మంచి పాత్ర చేసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ రాజ్ గారికి, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమా చూసిన తర్వాత దాస్ క్యారెక్టర్ ని ఎవరు మర్చిపోరు'అన్నారు

యాక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. రాజ్ గారు వెరీ జెన్యూన్ పర్సన్. చాలా హానెస్ట్ గా ఉంటారు. నిజాయితీతో తీసిన సినిమా ఇది. ఇది అందరికీ సినిమాలా కనిపిస్తుంది కానీ నా వరకు దీన్ని ఒక రెవల్యూషన్ గా చూస్తాను. ఈ సినిమాని జనాలు చూసి ఆదరిస్తే ఇప్పటికీ జైల్లో మగ్గుతున్న ఓ ఇద్దరికి స్వేచ్ఛ లభించే అవకాశం ఉంది. ఆ ఉద్దేశం నాకు ఈ సినిమాలో కనిపించింది. దయచేసి ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను'అన్నారు. ఈ వేడుకలో సినిమా యూనిట్ అంతా పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756